బిల్కిస్ బానో రేపిస్టులు

మళ్లీ జైలుకే..

సుప్రీంకోర్టు సంచలన తీర్పు

న్యూఢిల్లీ: గుజరాత్ సర్కార్‌కు షాకిచ్చింది సుప్రీంకోర్టు. బిల్కిస్ బానో కేసులో అత్యున్నత న్యాయస్థానం సంచలనతీర్పును వెలువరించింది. ఆ కేసులో 11 మంది రేపిస్టులను ముందస్తుగా రిలీజ్ చేయాలన్ని సుప్రీంకోర్టు తప్పుపట్టింది. గుజరాత్ సర్కార్ ఇచ్చిన క్షమాభిక్షను కోర్టు రద్దు చేసింది. గుజరాత్ ప్రభుత్వానికి ఆ అధికారం లేదని ఇవాళ సుప్రీం ధర్మాసనం పేర్కొన్నది. జస్టిస్ బీవీ నాగర్నత్న, ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసులో ఇవాళ తీర్పును వెలువరించింది. 11 మంది అత్యాచార నిందితుల రిలీజ్ ను సవాల్ చేస్తూ బిల్కిస్ బానో వేసిన పిటిషన్‌కు అర్హత ఉందని ఇవాళ సుప్రీంకోర్టు చెప్పింది. రేప్ నిందితు లకు క్షమాభిక్ష పెట్టే అర్హత గుజరాత్ ప్రభుత్వానికి లేదని, ఆ కేసులో అటు వంటి ఆదేశాలు ఇచ్చే అధికారం మహారాష్ట్ర సర్కారుకు ఉందని, ఎందుకంటే అక్కడే ఆ కేసులో విచారణ జరిగిందని కోర్టు అభిప్రాయపడిం ది. 2002 గుజరాత్ అల్లర్ల సమ యంలో బిల్కిస్ బానో రేపుకు గురైం ది. ఆ సమయంలోనే ఆమె కుటుం బాన్ని కూడా కోల్పోయింది. ఆ కేసు లో శిక్ష పడ్డ 11 మంది నిందితుల్ని 2022లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రిలీజ్ చేశారు.

2వ పేజీలో...

బిల్ట్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు

సహకరిస్తా

ఉన్నతాధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ వెల్లడి

సీఎం రేవంత్‌తో కోకాకోలా ప్రతినిధుల భేటీ

చెన్నై: తమిళనాడును మరోసారి భారీ వర్షాలు ముంచెత్తాయి. రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. నాగపట్నంలో ఏకంగా 16.7 సెం.మీ వర్షపాతం నమోదైంది.

తమిళనాడులో కుండపోత

వర్షం...

జలమయమైన చెన్నై

2వ పేజీలో...

ఆరుగ్యారెంటీల అమలుకు కేబినేట్ సబ్‌కమిటీ

2వ పేజీలో...

ఆరు గ్యారెంటీలపై సచివాలయంలో..

సిఎం రేవంత్ సమీక్ష

2వ పేజీలో...

రేవంత్ పాలనతో బిఆర్ఎస్ నేతల అసహనం

ప్రజాస్వామ్య పాలనను జీర్ణించుకోలేరా హరీష్ రావు, కెటిఆర్‌పై బండ్ల గణేశ్ ఆగ్రహం

హైదరాబాద్ యదార్థవాది: సిఎం రేవంత్ రెడ్డి పాలనపై ఉర్రూపెంచుకోవడం మినహా బిఆర్ఎస్ నేతలు చేసేదేమీ లేదని సినీ నిర్మాత, కాంగ్రెస్ నేత బండ్లగణెశ్ మండిపడ్డారు. ముఖ్యంగా కెటిఆర్,హరీష్ రావులకు మింగుడు పడడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం నెలరోజుల పాలనపై నటుడు, సినీ నిర్మాత, కాంగ్రెస్ నేత బండ్లగణెశ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన చాలా బాగుందని, గొప్పగా, అద్భుతంగా, ప్రజలందరూ మెచ్చుకునే విధంగా ఉందని కొనియాడారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన హైదరాబాద్, గాంధీభవన్‌లో మీడియతో మాట్లాడుతూ బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు మీడియా సమావేశంలో దారుణంగా మాట్లాడారన్నారు. అసూయ, ద్వేషంతో మాట్లాడారని, ఒక రోజు హరీష్ రావు, మరో రోజు కేటీఆర్, ఇంకో రోజు గ్యాప్ ఇచ్చి కవిత మాట్లాడతారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రులు ప్రగతిపథంలో దూసుకుపోతున్నారని అన్నారు. వంద రోజుల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ నేతల పప్పులుదకవని హరీష్ రావు అన్నారని, అదే వంద రోజుల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వంలో బిర్యానీ, చికెన్ అన్నీ ఉడుకుతాయని బండ్ల గణెశ్ అన్నారు.

అసెంబ్లీ ఎన్నికల ఓట్లే ఇందుకు నిదర్శనం
నిజామాబాద్ పార్లమెంట్ సమీక్షలో కెటిఆర్

హైదరాబాద్ యదార్థవాది: 2023 అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్ సరళి పరిశీలిస్తే నిజామాబాద్ పార్లమెంట్ స్థానంలో బిఆర్ఎస్ గెలిచే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు . తెలంగాణ భవన్‌లో నిజామాబాద్ లోక్‌సభ స్థానం సన్నాహక సమావేశంలో మాట్లాడిన కేటీఆర్... కీలక వ్యాఖ్యలు చేశారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ అమలు సాధ్యం కానీ హామీలు ఇచ్చి విజయం సాధించందని విమర్శించారు. ఇప్పుడు వాటి అమలు చేయలేక సాకులు వెతుకుతోందన్నారు. నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్ సరళి పరిశీలిస్తే బిఆర్ఎస్ పార్టీ ఓట్ల వాలిగా నిజామాబాద్ పార్లమెంట్ స్థానంలో మొదటి స్థానంలో ఉందన్నారు కేటీఆర్.

2వ పేజీలో...

నిజామాబాద్‌లో మనకే గెలుపు

అవకాశాలు

నల్లగొండ మున్సిపాలిటీ

హస్తగతం

అవిశ్వాసంలో ఓడిన చైర్మన్ సైదిరెడ్డి

నల్లగొండ యదార్థవాది: నల్లగొండ మున్సిపాలిటీని హస్తం పార్టీ చేజిక్కించుకున్నది. మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డికి వ్యతిరేకం గా ప్రవేశపెట్టిన తీర్మానం నెగ్గింది. జిల్లా కలెక్టర్ సమక్షం లో నిర్వహించిన ఓటింగ్‌లో కాంగ్రెస్‌కు అనుకూలంగా 41 ఓట్లు, బీఆర్‌కు 5 ఓట్లు వచ్చాయి. ఒకరు తటస్థంగా ఉండగా, మిగిలిన సభ్యులు ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. నల్లగొండ మున్సిపాలిటీలో మొత్తం 48 కౌన్సిలర్లు ఉన్నారు. వారిలో బీఆర్ఎస్ 20 మంది సభ్యులు ఉండగా, కాంగ్రెస్ 20, బీజేపీ 6, ఎంఐఎం ఒకటి, స్వతం త్రులు ఒకరు చొప్పున కౌన్సిలర్లు ఉన్నారు. అయితే శాసస సభ ఎన్నికలు సమయంలో బీఆర్ఎస్‌కు చెందిన 9 మంది కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరారు. ఎన్నికల తరువాత మరో అరుగురితోపాటు స్వతంత్రులు కలిపి మొత్తం ఏడుగురు కాంగ్రెస్‌లో చేరారు. దాంతో మున్సిపాలిటిలో కాంగ్రెస్ బలం 34కు చేరింది. వీరంతా కలిసి చైర్మన్‌పై అవిశ్వాసం ప్రకటించారు. కాగా, అవిశ్వాసం తీర్మానంపై జరిగిన ఓటింగ్‌లో కాంగ్రెస్‌కు 41 ఓట్లు వచ్చాయి. ఎక్స్ అఫీషియో ఓటు వినియోగించకుండానే అవిశ్వాస తీర్మానం నెగ్గింది. అయితే బీఆర్ఎస్ విప్ జారీచేసిన నేపథ్యంలో ఆ పార్టీ నుంచి గెలిచిన 15 మంది కౌన్సిలర్లకు పదవీ గండం పొంచి ఉంది.

భద్రాద్రి అభివృద్ధి ప్రస్తావన

వెనక్కి

ఆలయ విస్తరణ ప్రకటనలతోనే సరి

మంత్రి తుమ్మలపైనే ఇప్పుడు ఆశలు

2వ పేజీలో...

భద్రాచలం, యదార్థవాది: దక్షిణ అయోధ్యగా భాసిల్లుతున్న భద్రాద్రి పుణ్యక్షేత్రం మాస్టర్ ప్లాన్‌కు ఆదిలోనే హంసపాదు ఎదురయ్యింది. యాదాద్రి రతహోలో దీనిని నిల్పిస్తామని ఆనాటి సిఎం కెసిఆర్ ప్రకటించారు. ఇందుకుగాను ఆనాటి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, త్రిదండి రామానుజ చినజీయర్‌స్వామి పర్యవేక్షణలో భద్రాద్రి ఆలయాభివృద్ధి రూపశిల్పి ఆనంద్‌సాయి ఆధ్వర్యంలో మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేశారు. ఇప్పుడు సిఎం మారారు. పదేళ్లలో అభివృద్ధి గురించి పట్టించుకోలేదు. ఆనాడు మాట ఇచ్చిన తుమ్మల నాగేశ్వర రావు ఇప్పుడుమళ్లీ మంత్రి అయ్యారు. కనుక దీనిపై మంత్రి తుమ్మల ఎలాంటి నిర్ణయం తీసుకుంటారా అని ఎదురు చూస్తున్నారు.

ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు.. కల్పించడానికి ములుగు జిల్లాకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. కమలాపురంలోని బిల్డ్ ప్యాక్టరీ పునరుద్ధరణకు ఐటీసీ కంపెనీకి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని సీఎం హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే తెలంగాణ పారిశ్రామిక అభివృద్ధిలో పాలు పంచుకునేందుకు ప్రముఖ కూల్ డ్రింక్స్ తయారీ కంపెనీ పెప్సుబడులకు రక్షణ కల్పించడంతో పాటు పరిశ్రమల స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం తరపున తగినంత సహాయ సహకారాలు అందిస్తామని సీఎం కంపెనీ ప్రతినిధులకు భరోసా ఇచ్చారు. కంపెనీల ఏర్పాటుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు రాష్ట్రంలో ఈజీ ఆఫ్ డూయింగ్ విధానం అమల్లో ఉంటుందని చెప్పారు. పిండుస్టాన్ కోకా కోలా బెవరేజెస్ పబ్లిక్ అఫేర్స్ చీఫ్ హిమాన్షు ప్రియదర్శినితో పాటు పలువురు కంపెనీ ప్రతినిధులు సీఎంను కలిసిన వారిలో ఉన్నారు.

టార్గెట్ గురి పెట్టిన జిల్లా ఎస్పీ

మోబిలైజేషన్ లో భాగంగా కళ్యాణి డ్యాం ఫైరింగ్ రేంజ్ లో పాల్గొన్న జిల్లా ఎస్పీ

తిరుపతి యరాధ్వాది : వార్షిక ఏ.ఆర్. మొబిలైజేషన్ లో భాగంగా జరుగుతున్న ఫైరింగ్ ప్రాక్టీసులో లో భాగంగా ఈ రోజు కళ్యాణి డ్యామ్ వద్ద గల పోలీస్ డిపార్టుమెంటు కు చెందిన ఫైరింగ్ రేంజ్ నందు ఏ.ఆర్. సిబ్బంది మరియు అధికారులకు ఫైరింగ్ ప్రాక్టీసు నిర్వహిస్తుండగా జిల్లా ఎస్పీ గారు ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఎస్పీ గారు కూడా స్వయంగా పలు రకాల తుపాకులతో నీలీ పోజిషన్, స్టాండింగ్ పొజిషన్ మరియు లయింగ్ పొజిషన్ లో అత్యాధునిక ఆయుధాలతో ఫైరింగ్ ప్రాక్టీస్ చేసి సిబ్బందిలో ఉత్సాహాన్ని, మనోధైర్యాన్ని నింపారు. ఈ సందర్భముగా ఎస్పీ శ్రీ పి. పరమేశ్వర రెడ్డి ఐపీఎస్.,గారు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో సాయుధ దళ పోలీసుల సేవలు చాలా కీలకమని అత్యవసర సమయాలలో ప్రజల, ప్రభుత్వ, ధన, ప్రాణ రక్షణకై ఎల్లవేళలా సంసిద్ధులై ఉండాలని తెలిపారు. ఫైరింగ్ లో ప్రతి ఒక్కరు పాల్గొని మంచి మెళకువలు నేర్చుకొని, ఫైరింగ్ నందు ఉన్న అనుమానాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఫైరింగ్ రేంజ్ నందు క్రమశిక్షణ అత్యంత ప్రాముఖ్యం వహిస్తుందని కావున ఫైరింగ్ రేంజ్ అధికారుల సూచనల మేరకు ఫైరింగ్ ప్రాక్టీసెస్ ను జాగ్రత్తగా చేయాలనీ సూచించారు.. అనంతరం ఏఆర్ పోలీసు అధికారులు, సిబ్బందికి ఫైరింగ్ ప్రక్రియ గూర్చి ఎస్పీ గారు పలు సూచనలు అందించారు. ప్రతి ఒక్క బుల్లెట్టు టార్గెట్ (లక్ష్యం) వైపే బుల్ పడే విధంగా తర్ఫీదు పొందాలని సూచించారు, అదేవిధంగా అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని జిల్లా పోలీసు శాఖ యొక్క ఉన్నతి కోసం ముందడుగు వేయాలని అన్నారు.. జిల్లా రాష్ట్రంలోనే అతి పెద్ద జిల్లా ప్రపంచ ప్రసిద్ధిగాంచిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం ఇక్కడే ఉన్నందున ఇక్కడ విఐపి లు, వివిఐపి లకు ఒక పక్క సరైన భద్రతను కల్పిస్తూ.. మరోపక్క ప్రజా రక్షణ కొరకు అహర్నిశలు పాడుతున్నారనీ కొనియాడారు. ఇలాంటి పరిస్థితిలో ప్రముఖులకు భద్రత కల్పించాలని వారికి రక్షణ కల్పించాలని కొన్ని నెలలు శిక్షణ అవసరమని అందులో భాగంగానే వార్షిక మొబిలైజేషన్ లో భాగంగా నిర్వహించడం జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీలు కుంబశేఖర్ శాంతిభద్రత, విమల కుమారి నేర విభాగం, రాజేంద్ర సెబ్, డిఎస్పీలు గిరిధర ఎస్పి, కాటమరాజు దిశ, భాస్కర్ రెడ్డి తిరుమల, యశ్వంత్ చంద్రగిరి, భవ్య కిషోర్ రేణిగుంట, సురేంద్ర రెడ్డి తిరుపతి, రవికుమార్ క్రైమ్, రవీంద్రారెడ్డి ఏఆర్, చంద్రశేఖర్ ఏఆర్, సిఐలు, ఆర్ఐలు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆఫ్ నంద్యాల ఆధ్వర్యంలో వికలాంగులకు దుప్పట్లు పంపిణీ

నంద్యాల: పట్టణంలోని రోటరీ భవన్ నందు రోటరీ క్లబ్ ఆఫ్ నంద్యాల ఆధ్వర్యంలో 50 మంది దివ్యాంజులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని క్లబ్ అధ్యక్షులు దందే దస్తగిరి తెలిపారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు దందే దస్తగిరి మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆఫ్ నంద్యాల సేవే పరమావధిగా పనిచేస్తుందని, క్లబ్ అధ్యర్యం లో చేస్తున్న సేవా కార్యక్రమాలకు విశేషణ స్పందన వస్తుందని, దాతలు కూడా సేవా కార్యక్రమాలు కొనసాగించడానికి ముందుకు వస్తున్నారని తెలిపారు. రోటరీ పి.డి.జి చిన్నపరెడ్డి మనవడు శ్రీకర్ రెడ్డి పేరు మీదుగా 50 మంది దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని క్లబ్ సెక్రటరీ సుధ ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ పి.డి.జి రామలింగారెడ్డి, పి.డి.జి రామ మూర్తి, సుబ్బరామయ్య, లక్ష్మణుషణం రామచంద్ర, సత్యనారాయణ, చంద్రశేఖర్ రెడ్డి, విజయ శేఖర్ రెడ్డి కళాముర్తళి, కాశి గారి శ్రీను, నాగరాజు మొదలగు రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

నిజామాబాద్‌లో మనకే గెలుపు అవకాశాలు

మొదటిపేజీ తరువాయి...

కాంగ్రెస్, టీజేపీ కన్నా టీఆర్ఎస్ ముందు వరుసలో ఉందని తెలిపారు. అయితే రాజకీయ పరిణామాలు చూస్తే లోక్‌శభ ఎన్నికల్లో త్రిముఖ పోరు ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. అసెంబ్లీ ఫలితాలతో సంబంధం లేకుండా తెలంగాణ ప్రజల ప్రయోజనాల ప్రాతినిధ్యం కోసం గట్టిగా కష్టపడాలన్నారు కేటీఆర్. రానున్న ఎన్నికల్లో కొట్టాడితే లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. భారత రాష్ట్ర సమితికి ఎన్నికల్లో గెలుపు ఓటములు కొత్త కాదని వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గెలవడానికి అడ్డగోలుగా ఇచ్చిన హామీల సంఖ్య 6 గ్యారంటీలు కాదని 420 హామీలని విమర్శించారు కేటీఆర్. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ పలు హామీలపైన మాట దాటిస్తోందని ఆరోపించారు. అసెంబ్లీ సాక్షిగా నిరుద్యోగ భృతి ఇవ్వలేమని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తప్పించు కునే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. అప్పులు, శ్వేత పత్రాల పేరుతో తప్పించుకునే డ్రామాలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద ప్రజల కోసం ఉద్దేశించిన అనే సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీ రద్దు చేసేందుకు కుట్ర చేస్తుందన్నారు కేటీఆర్. ఇప్పటికే నియోజకవర్గానికి 3,000 మందికి ఇచ్చిన గృహ లక్ష్మి లబ్ధిదారుల ప్రయోజనాలను పట్టించుకోకుండా ఆ కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నామని ప్రకటించిందని తెలిపారు. దళిత బంధు లబ్ధిదారుల ఎంపిక పూర్తైన తర్వాత దానిపైన స్పందించడం లేదని వెల్లడించారు. దళిత బంధు, బీసీ బంధు, గృహలక్ష్మి ఇలా ఇతర సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేస్తే అయా లబ్ధిదారులతో కలిసి టీఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు. పేదలు, దళితులు, బీసీల ప్రయోజనాలకు దెబ్బకొట్టేలా కుట్ర చేస్తే ఊరుకోబోమన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ప్రతిరోజు ఎంతమంది రైతులకు డబ్బులు వారి ఖాతాల్లో వేశామో ప్రజలకి అధికారికంగా వివరించే వాళ్లమని తెలిపారు కేటీఆర్. కానీ రైతుబంధు డబ్బులు వేయకుండా, కాంగ్రెస్ ఇప్పుడు మధ్య పెట్టే ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. ఈ సంక్షేమ తెలంగాణలో ప్రభుత్వ పథకానికి ప్రజలను లిస్టులో నిలబెట్టి అందించిందో ప్రజలు ఆలోచించాలన్నారు కేటీఆర్. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ఇబ్బంది పెట్టేలా లైన్లో నిలబెట్టి దుస్థితికి కాంగ్రెస్ తీసుకువచ్చిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అస్తవ్యస్త పనితీరును, పరిపాలనను ఎప్పటికప్పుడు ఎండగట్టేలా పార్టీ శ్రేణులు పనిచేయాలన్నారు. ఎన్నికల్లో పార్టీ పని తీరుపరంగా కూడా కొన్ని మార్పు చేర్పులు అవసరం అన్నారు కేటీఆర్. పార్టీ కార్యకర్తగా ఆకాంక్షలకు అనుగుణంగా కచ్చితంగా మార్చుకుం టామని తెలిపారు. తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణ కోసం ఢిల్లీలో గులాబీ జెండా ప్రాతినిధ్యం ఉండా ల్సిందేనన్నారు. తెలంగాణ ప్రయోజనాల కోసం కొట్లాడేది గతంలో ఆయన ఇప్పుడైనా భవిష్యత్తులో అయినా భారత రాష్ట్ర సమితి మాత్రమే అన్నారు.

భట్టి విక్రమార్క వ్యవహరించనున్నట్లు చెప్పారు. కమిటీ సభ్యులుగా తాను, మంత్రి శ్రీధర్‌బాబు ఉంటామని వివరించారు. నిజమైన లబ్ధిదారులకు అభయహస్తం పథకాలు అందజేస్తామని స్పష్టం చేశారు. 100 రోజుల్లో అరు గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చాం.. చేసి తీరుతామన్నారు. అరు పథకాల అమలుకు సబ్ కమిటీని ప్రకటించామని చెప్పారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సబ్ కమిటీ ఛైర్మన్ గా ఉంటారని చెప్పారు. అరు పథకాలు ప్రజలకు అందించే బాధ్యత సబ్ కమిటీదేనన్నారు. జనవరి 25 వరకు డేటా ఎంట్రీ జరుగుతుందన్నారు. నిజమైన అర్హులను గుర్తించాలనే తమ లక్ష్యమన్నారు. ప్రతిపక్షాలు విమర్శించడమే పనిగా పెట్టుకున్నాయని.. కారుకూతలు కూస్తే సహించేది లేదన్నారు. ప్రతిపక్షాలవి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాయి..అసత్య ప్రచారాలను కాంగ్రెస్ సహించబోదన్నారు. ప్రజలకు అరు గ్యారంటీలను చేరువ చేయడం, అర్హులకు పథకాలు అందించడం కోసం ఈ కమిటీ అధ్యయనం చేయనుంది. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో అరు ఐదు గ్యారంటీల కోసం దాదాపు కోటి 25 లక్షలకు పైగా మంది అప్లై చేసుకున్నారు. ప్రభుత్వం ఈ దరఖాస్తులను జనవరి 17 వరకు అన్ లైన్ లో ఎంట్రీ చేయనుంది.

రేవంత్ పాలనతో బిఆర్ఎస్ నేతల అసహనం

మొదటిపేజీ తరువాయి...

వంద రోజుల తర్వాత కాంగ్రెస్‌ను హరీష్ రావు ఏమీ చేయలేరని అన్నారు. నియంతృత్వ పాలనకు పాతరేసి, ప్రజాపాలన తీసుకొచ్చామన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన అరు గ్యారంటీ పథకాలను అమలు చేసి తీరుతామని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో కొన్ని లక్షల మంది మహిళలు ఉచితంగా బస్సులో ప్రయాణం చేస్తున్నారని, అరోగ్య బీమా రూ. 10 లక్షలు చేశామని, సీఎం రేవంత్ రెడ్డి నీతివంతమైన పాలన అందిస్తున్నారని ఐండ్ల గణేశ్ అన్నారు. నెల రోజుల్లో ఇంత గొప్పగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన చేస్తుంటే.. హరీష్ రావు ఎందుకింత ఈర్ష్య పడుతున్నారని ఐండ్ల గణేశ్ ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై కాంగ్రెస్ మంత్రులు దర్యాప్తు చేస్తున్నారని, దెయ్యక్రిప అంటే ఏంలో కాంగ్రెస్ ప్రభుత్వం చూపిస్తోందన్నారు. మాజీ సీఎం కేసీఆర్‌లా కాకుండా సీఎం రేవంత్ రెడ్డి ప్రతి రోజు ప్రజలకు, నాయకులకు అందుబాటులో ఉంటున్నారని అన్నారు. గత తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎంతమంది మంత్రులు ప్రెస్ మీట్ పెట్టారో చెప్పాలని ఐండ్ల గణేశ్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నెలరోజులే అయిందని అర్థం చేసుకోకుండా హరీష్ రావు, కేటీఆర్ ప్రతి రోజు ప్రెస్ మీట్‌లు పెట్టి ఏం చేస్తారని ప్రశ్నించారు. అధికారుల నియాకాల్లో కూడా తమ ప్రభుత్వం సమ సమాజం పాటించిందని, బంధుప్రీతి, కుల, రాగద్వేషాలకు అతీతంగా సమర్థవంతమైన, నిజాయితీ గల అధికారులను నియమించామని ఐండ్ల గణేశ్, పేర్కొన్నారు. అన్ని రాష్ట్రాలు మెచ్చుకునే విధంగా ప్రజాపాలన జరుగుతోందని, ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి, మంత్రులు ప్రజాపథం వైపుకు దూసుకుపోతున్నారని ఐండ్ల గణేశ్ అన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు, కేటీఆర్‌కు ఈర్ష్య ఏక్ స్టేజ్‌కు చేరుకుందన్నారు. ఈ పది సంవత్సరాలు ఏం చేశారు? తెలంగాణకు రావలసిన హామీలపై ఏమైనా కేంద్రంతో కొట్లాడారా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి, మంత్రులు ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులతో మాట్లాడుతూ తెలంగాణకి రావలసిన నిధుల కోసం పోరాటం చేస్తున్నారన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో టీఆర్ఎస్ ఒక్క స్థానం కూడా గెలవదని జోస్యం చెప్పారు. రాష్ట్రపతి వస్తే స్వాగతం పలకడానికి కూడా మీ ముఖ్యమంత్రి వెళ్లలేదని, మాజీ రాష్ట్రపతి వస్తే మా సీఎం వెళ్లారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలందరికీ అందుబాటులో ఉందని, ఏ సమస్య ఉన్న ప్రజలు సచివాలయంకు వెళ్తున్నారని ఐండ్ల గణేశ్ వ్యాఖ్యానించారు.

ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు..

మొదటిపేజీ తరువాయి...

మార్జీవుల రాయబారికి విదేశాంగ శాఖ సమన్లు

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్రమోదీపై మార్జీవుల మంత్రుల విమానాన్నుద వ్యాఖ్యల నేపథ్యంలో ఆ దేశ రాయబారికి భారత్ సమన్లు జారీచేసింది. సోమవారం ఉదయం ఢిల్లీలోని మార్జీవుల హై కమిషనర్ ఇబ్రహిం శహీద్ సౌత్‌బ్లాక్‌లోని విదేశీ వ్యవహారాల శాఖ కార్యాలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా జరిగిన ఘటనపై వివరణ ఇవ్వాలని స్పష్టం చేసింది.ఇటీవల ప్రధాని మోదీ లక్షద్వీప్ పర్యటనను ఉద్దేశిస్తూ మార్జీవుల మంత్రులు సామాజిక మాధ్యమాల్లో చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలు ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు నెలకొన్న విషయం తెలిసిందే. దీనిపై సర్వత్రా విమర్శలు రావడంతో అక్కడి ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. భారత్, ప్రధాని మోదీపై తమ మంత్రులు, అధికారులు చేసిన వ్యాఖ్యలతో ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నది. సోషల్‌మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన ముగ్గురు మంత్రులు మాల్వా షరీఫ్, మరియం షువానా, అబ్దుల్లా మాజిద్, ప్రభుత్వ అధికారుల్ని సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటించింది. తమ ఎంపీలు భారత్‌పై అక్కసు వెళ్లగక్కడం అమోదనీయం కాదని, అ వ్యాఖ్యలు తమ ప్రభుత్వ, ప్రజల వైఖరిని ప్రతిబింబించని మార్జీవుల విదేశాంభ శాఖ తెలిపింది.అసలేం జరిగిందంటే..: ప్రధాని మోదీ ఇటీవల లక్షద్వీప్‌లో పర్యటించారు. అక్కడి సముద్రంలో స్నార్కెలింగ్ చేశారు. సాహసాలు చేయాలనుకునేవారు.. తమ లిస్టులో లక్షద్వీప్‌ను చేర్చుకోవాలని సూచిస్తూ ఫొటోలను షేర్ చేశారు. ఈ పోస్టుపై మార్జీవుల మంత్రులు అభ్యంతర వ్యాఖ్యలు చేశారు. ప్రధానిని ఇజ్రాయెల్ పప్పెట్‌గా అభివర్ణిస్తూ ఓ మంత్రి దుర్భాషలు చేశారు. భారత్‌ను అవు పేడతో పోల్చారు. మరో ఇద్దరు మంత్రులు కూడా ఇదే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీనిపై దుమారం రేగింది.

భద్రాద్రి అభివృద్ధి ప్రస్తావన వెనక్కి

మొదటిపేజీ తరువాయి...

ఇది పూర్తిస్థాయిలో అమలైతే ప్రపంచస్థాయిలో ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా భద్రాచలం విరాజిల్లే అవకాశం ఉండేది. కానీ ఎదురుకనో దీనికి అడుగు పడలేదు. అప్పట్లో కెసిఆర్ కూడా కేవలం యాదాద్రి పైనే దృష్టి కేంద్రీకరించారు. దీంతో భద్రాద్రితో పాటు, వేములవాడ లకు మొక్కు మాత్రం దక్కలేదు. ఆగమ శాస్త్ర ప్రకారం శిల్పకళా నిపుణుల సూచనలతో పూర్తిగా రాతితోనే నిర్మిస్తారని ప్రచారం జరిగింది. యాదాద్రి తరహాలోనే ఇక్కడి శ్రీ రామచంద్రస్వామివారి దేవాలయన్ని గొప్పగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. దెయ్యి ఎకరాల్లో అభివృద్ధి విస్తరణ పనులకు తెలంగాణ సర్కారు సంకల్పించింది. ఇందులో భాగంగా సొంపైన రెండు ప్రాకారాలు, విశాలమైన మాడ వీధులు, భక్తులకు సవతి సౌకర్యాలు, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించనున్నట్లు ప్రచారం చేశారు. 17వ శతాబ్దంలో రామదాసు ఈ ఆలయాన్ని నిర్మించిన తర్వాత ఆలయాన్ని ప్రస్తుతం 26వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఆలయాన్ని రెండు లక్షల చదరపు అడుగులకు విస్తరిస్తామని అన్నారు. రామదాసు నిర్మించిన ప్రధాన ఆలయం యథాతథంగా ఉంటుందని, అళ్వార్ల ఆలయాలను ఉత్తరం, దక్షిణం వైపు నిర్మిస్తారని ప్రకటన చేశారు. లక్ష్మీ అమ్మవారు, రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయాలను శోభాయమానంగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. ప్రాంగణంలో ఉన్న పొగడ చెట్టును కలుపుతూ రామకోటి రాసేందుకు ప్రత్యేక వేదిక ఏర్పాటు చేస్తామన్నారు. స్వామి వారికి ప్రత్యేక వంటశాల, యాగశాల నిర్మిస్తామని తెలిపారు. మాడ వీధుల్లో నిత్యం స్వామివారి సేవలు సాగేలా అభివృద్ధి జరుగుతుందన్నారు. తిరుపతిలో గతంలో ఉన్న వెయ్యి కాళ్ల మండపం మాదిరిగా నిత్య కల్యాణాలు నిర్వహించేందుకు ప్రత్యేక మండపాన్ని నిర్మిస్తారని ప్రకటించారు. దీనికి సంబంధించిన ప్లాన్ కూడా సిద్ధం అయ్యిందని పలు సందర్భాల్లో నాలి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ప్రకటించారు. కానీ పదేళ్లయినా దీని అతీగతీ లేకుండా పోయింది. ఏమయ్యిందో కానీ ఎక్కడా ప్రస్తావన కూడా రావడం లేదు. దీంతో ఇప్పుడు మంత్రి తుమ్మల మళ్లీ దీన్ని ఏదైనా ప్రకటన చేస్తారా..అడుగు ముందుకు పడుతుందా అని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

తమిళనాడులో కుండపోతగా వర్షం..

మొదటిపేజీ తరువాయి...

కడలూరు, కోయంబత్తూరు, తంజావూరు, కాంచీపురం, దిండిగల్, విల్లుపురం, మైలాడుతురై, నాగపట్నం, వెల్లూరు, రాణిపేట్, తిరువణ్ణామలై, తిరువారూర్, కళ్లకురిచ్చి, చెంగల్‌పట్టు, కన్యాకుమారి సహా 18 జిల్లాలో అదివారం భారీ వర్షపాతం నమోదయింది. దీంతో చాలా ప్రాంతాలు నీటమునిగాయి. ఇక రాష్ట్ర రాజధాని చెన్నైలో రోడ్లు సముద్రాన్ని తలపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో నాగపట్టినం, కిల్పేలూర్ తాలూకా, కుద్దలూర్, విల్లుపురం, కళ్లకురిచి, రాణిపేట్, వెల్లోర్, తిరువణ్ణమలైలో అధికారులు సూళ్లకు, కాలేజీకు సెలవు ప్రకటించారు. నేడు రాష్ట్రవ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడటంతో పాటు ఈశాన్య గాలుల ప్రభావం తమిళనాడులో కురుస్తున్నాయని అధికారులు వెల్లడించారు. మైచాంగ్ తుఫాను అంత తీవ్రంగా ఇప్పుడు ఉండదని, అయితే తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. లోతట్టు ప్రాంతాల నివాసితులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

గుర్తించాలి. నియామకాలు ఎవరికి జరిగాయో..నిధులు ఎక్కడికి పోయాయో కూడా గుర్తించాలి. అప్పుడే తెలంగాణకు న్యాయం జరుగుతుంది. అమరుల ఆత్మలు శాంతిస్తాయి. ఈ క్రమంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. టీఎన్‌పీఎస్సీని సంపూర్ణంగా ప్రక్షాళన చేయాలని నిర్ణయించారు. ఇందు కోసం యూపీఎస్సీతో పాటు ఇతర రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల పనితీరును అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. టీఎన్‌పీఎస్సీ ద్వారా నియామకాలు, నోటిఫికేషన్లకు సంబంధించి సమీక్షలో తీసుకున్న నిర్ణయాలు నిరుద్యోగులకు ఆశాజనకంగా మారింది. ఇదొక్కటే కాదుండా గత పదేళ్లుగా లక్షన్నర ఉద్యోగాలు భర్తీ చేశామని బురాయించిన కెసిఆర్ ప్రభుత్వం ఎక్కడెక్కడ ఏ ఉద్యోగాలు భర్తీ చేసిందో నిజాలు రాబట్టాలి. నిరుద్యోగులకు సంబంధించి తీసుకునే ఎలాంటి నిర్ణయమైనా తెలంగాణ యువతకు భరోసా కల్పించేదే. గత పదేళ్లుగా డిఎస్సీలు కూడా నిర్వహించకుండా సూక్ష్మన మూసేసారు. దీనిపైనా విచారణ జరపాలి. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళనతో పాటు.. అవకతవకలకు కారకులైన వారిని గుర్తించి బోనులో నిలబెట్టాలి. అలాగే సర్వీస్ కమిషన్ ద్వారా ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేసేలా దానిని సంస్కరించాలి. అర్హులైన వారికే పదవులు కట్టబెట్టి సమర్థతను పెంచాలి. యూపీఎస్సీతో తరహాలో దీనిని పటిష్ట సంస్థగా తీర్చిదిద్దాలి. అక్రమాలకు తావులేకుండా పక్కా ప్రణాళిక అమలు చేస్తే..మంచిది. ఇకపోతే గతంలో ఘంటా చక్రపాణి కమిషన్ చైర్మన్‌గా ఉన్న సమయంలో కొన్ని ఉద్యోగాల్లో కలిత ప్రమేయం ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. దీనిపైనా విచారణ చేయాలి. కమిషన్ ద్వారా ఉద్యోగ నియామకాలు అత్యంత పారదర్శకతతో చేపట్టేందుకు కట్టు దిట్టమైన చర్యలు చేపట్టడం ద్వారా నిరుద్యోగులకు భరోసా కల్పించాలి. అలాగే చైర్మన్, సభ్యుల నియామకాలను సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా పారదర్శకంగా ఉండేలా మార్గదర్శకాలు రూపొందించాల్సి ఉంది. కమిషన్‌కు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని కావాల్సిన సిబ్బంది, ఇతర సదుపాయాలను వెంటనే కల్పించాలని అధికారులను సిఎం ఇప్పటికే ఆదేశించారు కనుక ఈ విషయంలోనూ నిరుద్యోగులు భరోసాతో ఉండ వచ్చు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నియామకాలు, నోటిఫికేషన్లకు సంబంధించి జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలి. ఇకపోతే గత ప్రభుత్వ హయాంలో ఇంటర్, పది పరీక్షల నిర్వహణ కూడా భ్రష్టు పట్టిపోయింది. ఈ విషయంలో వచ్చిన ఆరోపణలపైనా సిఎం రేవంత్ సమీక్షించి విచారణకు ఆదేశించడం అహ్వనించదగ్గ పరిణామం. త్వరలో జరుగనున్న పదోరగతి, ఇంటర్ పరీక్షలను అత్యంత పకడ్బందీగా, ఏవిధమైన ఇబ్బందులు కలగకుండా సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. గతంలో జరిగిన పేపర్ లీకేజీలు, ఇతర ఇబ్బందులను గుర్తించి పరీక్షల సమయం లో విద్యార్థులు ఏమాత్రం ఒత్తిడికి లోనుకాకుండా ఉండే విధంగా సాఫీగా పరీక్షలు నిర్వహించాలని సిఎం ఆదేశించినందున అధికారులు కూడా అందుకు తగ్గట్లుగా పనిచేయాలి. రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న విశ్వ విద్యాలయాల పనితీరుపై సవివరమైన నివేదిక అందచేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో విశ్వ విద్యాలయాల పనితీరుపై సవివరమైన నివేదికతోపాటు, రాష్ట్రంలో ఎక్కడ జూనియర్ కళాశాలలు అవసరం ఉన్నాయో వాటి వివరాలు వెంటనే సమర్పించాలని కోరారు. ప్రధానంగా బాలికల కోసం జూనియర్ కళాశాలలు ఎక్కడ అవసరమో పరిశీలించి వాటికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. ఇదే క్రమంలో ప్రైవేట్ కార్పొరేట్ సూక్ష్మ ఫీజుల దోపిడీపైనా దృష్టి సారించాల్సి ఉంది. లక్షల్లో ఫీజుల వసూళ్లను నియంత్రించాలి. పేద,మధ్య తరగతి ప్రజలకు పాఠశాల విద్యనుఉ చేరువ చేసేలా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఎన్నో అంచనాలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అరు గ్యారంటీలు ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లడంతో ఆ విజయం లభించింది. అందుకే ఎలాంటి పరిస్థితులు ఎదురైనా అరు గ్యారంటీలు అమలు చేయాల్సి ఉంటుంది. ఇందుకు అర్థికంగా బలపడేలా చూసుకోవాలి. అర్థిక దుబారాను అరికట్టడంతో పాటు, అధికారుల అవినీతిపైనా గిగ్గు తేల్చాలి. ఇవన్నీ ఒక్కొక్కటిగా చేసుకుంటూ పోతేనే సమర్థత బయటపడగలదు. సమగ్ర దర్శ్యత్తోనే అవినీతి బయటపడగలదు. ఇప్పటికిప్పుడు కొత్తగా ఆలోచించుకని సంపద సృష్టించుకుని వాటి ద్వారా ఆదాయాన్ని పెంచుకుని హామీలు అమలు చేయాల్సి ఉంటుంది. మేనిఫెస్టోలో పెట్టిన ఇతర హామీలు సంగతేమో కానీ.. అరు గ్యారంటీలను మాత్రం వంద రోజుల్లోనే అమలు చేయాల్సి ఉంటుంది. ఈ మొత్తం వ్యవహారంలో ఎక్కడా అభివృద్ధి పనుల గురించి ఆలోచించాల్సిన పరిస్థితి ఉండదు. అందుకే తెలంగాణలో అభివృద్ధిపై సమర్థంగానే ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది.

నాయకత్వాన్ని బహిరంగంగా సవాల్ విసిరింది. అప్పుడు పరిమితం కాలేదు. బస్తీమే సవాల్ అన్నట్లు సమావేశంలోనే మరో కార్యాలయం కూడా తెరుచుకుంది. వీటన్నింటి రీత్యా ఎన్నడూ లేనంతగా టి.డి.పి. బలహీనంగా కనిపించడం అనివార్యమయ్యింది. స్థానిక సంస్థల ఎన్నికలలో టి.డి.పి. ఉనికే ప్రశ్నార్థకంగా మారిపోయింది. ఈ పరిణామాలు అన్నింటి వలనే టి.డి.పి.లో అభ్యర్థి ఎవరు అన్న అంశం తెరమీదకి వచ్చేటట్టు చేసింది. అందరూ చర్చించుకునే అవకాశాన్ని కల్పించింది. ఒక పక్క విజయనగరం పార్టీ ఇన్ చార్జ్ గా అధితి గజపతిరాజు కొనసాగుతున్నారు. ఎమ్మెల్యేగా అశోక్ గజపతిరాజు నిలుస్తారని పార్టీ శ్రేణులు నమ్ముతున్నారు. ఇంకో పక్క బి.సి. కార్డుతో మిసాల గీత టిక్కెట్ కోసం పోటీలో నిలిచారు. ఇలా ముగ్గురు టి.డి.పి. చిత్రంలో రక్తికట్టిస్తున్నారు. ఇంతకూ అభ్యర్థి ఎవరు అన్నది మాత్రం ప్రస్తుతానికి ఓ ప్రశ్నే!? అధితి గజపతిరాజు భవిష్యత్ కి గ్యారంటీలో భాగంగా ఇంటింటి ప్రచారంలో షాక్ ఇచ్చే ప్రకటన చేశారు. అశోక్ గజపతిరాజు కుమార్తె అధితి గజపతిరాజు విజయనగరం అభ్యర్థి అని మాజీ మునిసిపల్ చైర్ పర్సన్ ప్రసాదుల కనక మహాలక్ష్మీ తమ వార్డు పరిధిలో ఓ అవ్వకి పరిచయం చేశారు. ఆ క్రమంలోనే "ఎమ్మెల్యేగా నేనే పోటీచేస్తున్నా" అని ఆమె పరిచయం చేసుకున్నారు. పరిచయం చేసుకోవడమే కాదు. గడిచిన నెల రోజులుగా రాజకీయంగా ఆమె యాక్టివేట్ అయ్యారు. పార్టీ కార్యక్రమంలోనే కాదు. ప్రజా సంఘాలు చేస్తున్న ఆందోళనల్లో కూడా భాగస్వములవుతున్నారు. పార్టీసమావేశాలలో అగ్రస్థానంలో నిలుస్తున్నారు. కొద్ది కాలం విరామం తరువాత ఆమె క్రియాశీలకంగా మారారు. దీంతో ఆమె ప్రకటించుకున్న విధంగా తానే అభ్యర్థి అన్న సంకేతాలను ఇచ్చారు. ఇప్పటికి ఇస్తూనే ఉన్నారు.సరిగ్గా ఈ ప్రకటనే ఇప్పుడు విజయనగరంలో సంచలనంగా మారింది. రేపటి ఎన్నికలలో

ఎవరిని టిక్కెట్ వరిస్తుందో ఎవరూ చెప్పుకోలేని అయోమయ పరిస్థితి. అలాంటి స్థితిలో అధితి గజపతిరాజు చేసిన ప్రకటన రాజకీయంగా హెచ్‌రిత్తిస్తోంది. ఇన్ చార్జ్ బుగ్గ కొనసాగుతున్న వారిలో అవసరమైతే కొంత మందిని మార్చుతామని చంద్రబాబు గతంలో ఇచ్చిన సంకేతాలు ఉండనే ఉన్నాయి. ఏ రోట అభ్యర్థి ఎవరో కనీస స్థాయిలో కూడా లీకులకు తావులేని పరిస్థితి కొనసాగుతోంది. దీనికి ప్రధాన కారణం పొత్తు రాజకీయాలే అన్నది సుస్పష్టం.పొత్తులు ఇంకా పొడవకముందే, సీట్లు సర్దుబాటు కాకముందే తనకి తానుగా తానే ఎమ్మెల్యేగా పోటీచేస్తున్నానని చెప్పడం వైరల్ గా మారడం సహజం. అధిష్ఠానం నుంచి గానీ, అశోక్ గజపతిరాజు నుంచి గానీ ఎటువంటి ప్రకటనా ఇప్పటికైతే వెలువడలేదు. కాని, పార్టీ ఇన్ చార్జ్ గా ఉన్న అధితి స్వయం ప్రకటన అనేక అలోచనలకి, విశ్లేషణలకు తావిచ్చింది. ఇప్పటికీ తావిస్తూనే ఉంది. వాస్తవానికి అమెనే ఎన్నికల బరిలో నిలపాలని పార్టీ నిర్ణయించుకుందా? లేక మరొక గొంతుకు తావు లేకుండా నిరోధించే వ్యూహమా ? అన్నది ప్రస్తుతానికి ఊహాగానంగానే ఉంది. మొన్నటి ఎన్నికలలో అధితి గజపతిరాజు, అశోక్ గజతిరాజు ఓటమి పాలుకావడంతో బంగ్లాలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. కొంత మందిని దూరం పెట్టారు. అధితి నాయకత్వం ఇష్టం లేని వారు మిసాల గీతకి అండగా నిలిచారు. అమెతో నడుస్తున్నారు. అమె ప్రత్యేకంగా కార్యాలయం తెరిచారు. గతకి చక్కా చేర్చారు. పార్టీ ఇన్ చార్జ్ గా అధితి గజపతిరాజు కొనసాగించారు. అశోక్ గజపతిరాజే స్వయంగా వ్యవహారాలను నడుపుతున్నారు. అయినప్పటికీ ప్రస్తుత పరిస్థితుల్లో అసెంబ్లీ బరిలో అశోక్ గజపతిరాజు నిలుస్తారన్న ప్రచారం సాగింది.అయినా, మిసాల గీత పర్యం మాత్రం పునరాలోచన చేయలేదు. కార్యాలయ తలుపులు మూయలేదు. బి.సి. సమావేశాలలోనూ, అధిష్ఠానానికి అందుబాటులోనూ ఉంటూ వస్తున్నారు. మొన్నటి చంద్రబాబు అరెస్టుకి వ్యతిరేకంగా వేరే వర్గంగా ప్రజల్లోకి వెళ్లారు. మీడియా సమావేశాలు నిర్వహిస్తూనే ఉన్నారు.ఇటువంటి వాతావరణంలో అసెంబ్లీ బరిలో తానే నిలుస్తున్నట్లుఅధితి గజపతిరాజు తేల్చేశారు. ప్రకటించడమే కాదు పూర్తి స్థాయిలో క్రియాశీలంగా మారారు. ప్రజాందోళనలకు మద్దతుగా నిలుస్తున్నారు. పార్టీ సమావేశాలలో ముందు భాగాన కనిపిస్తున్నారు. మరో అలోచనలకి, మరో వాదనలకీ తావు లేకుండా చేశారు. చూసిన వారికి అభ్యర్థి అమెనేమో అనిపించేంతగా పరిస్థితి మొత్తాన్ని మార్చేశారు. ఇప్పుడిదే చర్చనీయాంశంగా మారింది. నిజంగానే అమె బరిలో నిలుస్తున్నారా? లేక బయట జరుగుతున్న చర్చలకు ఫుల్ స్టాప్ పెట్టాలని వ్యూహం పన్నారా ? అన్నది తేలాల్సి ఉంది. ఈ మధ్య కాలంలో బంగ్లాకూ, గీత కార్యాలయానికి మధ్య అటూ, ఇటూ నడిచే వారి అధికమవుతున్నారు. అటువంటి ఊగిసలాటలకి తావులేకుండా చేయాలని అధితి వచ్చినట్లు అమె ప్రకటన చెప్పకనే చెబుతోంది. ఒక అడుగు ఇటు, మరో అడుగు అటు వేస్తున్న నాయకులకు ఎలో తేల్చుకోవాలని చెప్పినట్లూనూ అర్థమవుతుంది. దీంతో బంగ్లాలో ఇప్పటికే మసులుతున్న వారికీ, గీత అవరణంలో ఉన్న వారికి ఒక క్లారిటీ ఇచ్చినట్లు అయ్యింది. అదే నిజమైతే విజయనగరంలో రాజకీయం ఎలా ఉంటుందో?!

తుది ఓటర్ల జాబితా సిద్ధం

డిసెంబర్ 9 వరకు వచ్చిన దరఖాస్తుల పరిష్కారం
మిగతావి ఈనెల 12లోగా పరిష్కరిస్తాం
ఇంటింఇ సర్వేతో అర్హుల గుర్తింపు
దురుద్దేశ్యపూర్వక దరఖాస్తుదారులపై కేసులు
ఏపీ ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా

అమరావతి, యదార్థవాది : ఈ ఏడాది ఓటర్ల తుది జాబితా తయారీలో భాగంగా డిసెంబర్ 9 వరకు వచ్చిన దరఖాస్తులను పరిష్కరించామని ఏపీ ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా తెలిపారు. ఆ తర్వాత వచ్చిన దరఖాస్తులను జనవరి 12లోపు పరిష్కరిస్తామని చెప్పారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గందరగోళం లేకుండా ఓటరు జాబితాను సవరించేందుకు కార్యాచరణ చేపట్టామని తెలిపారు. మృతి చెందిన ఓటర్లు, డూప్లికేట్ కేసులు, ఓటు ఐదిలీ దరఖాస్తులను ఇంటింటి సర్వే నిర్వహించి పరిష్కరించాం. అన్ని రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదుల్లో 5,64,819 పేర్లను అనర్హులుగా తేల్చాం. కొన్ని నియోజకవర్గాల్లో భారీ సంఖ్యలో అన్‌లైన్‌లో దరఖాస్తులు చేస్తున్నారన్న ఫిర్యాదులు వచ్చాయి. కాకినాడ నగరంలో ఫాం 7 ద్వారా గంపగుత్తగా ఓటర్లను చేరుస్తున్న 13 మంది, గంటూరు పశ్చిమ నియోజకవర్గంలో దురుద్దేశ పూర్వకంగా దాఖలు చేసిన అరుగురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశామని అన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో ఐపీసీ, ఐటీ చట్టాల కింద కేసులు పెట్టాం. అక్కడ ఉల్లంఘనలకు పాల్పడిన 24 మంది టీఎల్‌లోలపై చర్యలు తీసుకున్నాం. పర్చూరులో 10 ఎఫ్ఐఆర్‌లను నమోదు చేశాం. జీరో డోర్ నంబర్లు, ఒకే ఇంటిలో 10 మంది కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న కేసుల్లో 97 శాతం మేర తనిఖీలు పూర్తి చేసి ఓటర్ల జాబితాను సవరించాం. ఒకే కుటుంబంలోని ఓటర్లు వేర్వేరు పోలింగ్ కేంద్రాలకు మారిపోయిన ఘటనలు విశాఖ, ఎన్టీఆర్ జిల్లాల్లో నమోదయ్యాయని ముకేశ్‌కుమార్ మీనా వివరించారు. ఓటర్ జాబితాలో అక్రమాలపై టీడీపీ ఇచ్చిన ప్రజెంటేషన్ లో ఉన్న వివరాల ఆధారంగా అక్రమాలపై చర్యలు తీసుకున్నామని ఏపీ సీఈవో టీడీపీకి లేఖ రాశారు. గత నెల 23వ తేదీన టీడీపీ ఇచ్చిన రిఫ్రజెంటేషన్‌పై తీసుకున్న చర్యలు లేఖలో వివరించారు. 2024 ఓటర్ల తుది జాబితా తయారీలో భాగంగా 2023 డిసెంబరు 9 వరకూ వచ్చిన వేర్వేరు దరఖాస్తులను పరిష్కరించాం. డిసెంబరు 9 తేదీ తర్వాత వచ్చిన 17,976 దరఖాస్తులను కూడా 2024 జనవరి 12 తేదీలోగా పరిష్కరిస్తాం. మృతి చెందిన ఓటర్లు, డూప్లికేట్ కేసులు, ఓటు ఐదిలీ దరఖాస్తులను ఇంటింటి సర్వే నిర్వహించి పరిష్కరించాం. అన్ని రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదుల్లో 14.48 లక్షల ఓటర్ల పేర్లను గుర్తించాం. అందులో 5 లక్షల 64 వేల 819 పేర్లను అనర్హులుగా తేలిందని ఏపీ సీఈవో ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. అన్ని జిల్లాల కలెక్టర్లు అయా అనర్హులను ఓటర్ల జాబితా నుంచి తొలగించారు. కొన్ని నియోజకవర్గాల్లో భారీ సంఖ్యలో ఓటర్లుగా అన్ లైన్ దరఖాస్తులు చేస్తున్నారన్న ఫిర్యాదులూ వచ్చాయి. కాకినాడ నగరంలో ఫాం 7ల ద్వారా గంపగుత్తగా ఓటర్లను చేరుస్తున్న 13 మంది ఎఫ్ఐఆర్ ను నమోదు చేశాం. ఈ వ్యవహారంలో పోలీసు స్టేషన్లలో అభియోగపత్రాలు కూడా దాఖలు అయ్యాయని లేఖలో పేర్కొన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో దురుద్దేశపూర్వకంగా ఫాం 7లు దాఖలు చేసిన 6గురు వ్యక్తులపై ఎఫ్ఐఆర్ నమోదు అయ్యాయి. చంద్రగిరి నియోజకవర్గంలో ఐపీసీ, ఐటీ చట్టాల కింద కేసులు నమోదు చేశామని తెలిపారు. పర్చూరులో 10 ఎఫ్ఐఆర్ లు నమోదు చేశాం. కావలి, గురజాల, బనగానపల్లి, పిఠాపురం తదితర నియోజకవర్గాల్లో ఫాం7 దరఖాస్తుల్లో వచ్చిన అభ్యంతరాలను తనిఖీ చేయించాం.చంద్రగిరి నియోజకవర్గంలో ఉల్లంఘనలకు పాల్పడిన 24 మంది టీఎల్‌ఓలపై చర్యలు తీసుకున్నాం.. జీరో డోర్ నెంబర్లు, ఒకే ఇంటిలో 10 మంది కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న కేసుల్లో 97 శాతం మేర తనిఖీలు పూర్తి చేసి ఓటర్ల జాబితా సవరించాం అన్నారు. ఒకే కుటుంబంలోని ఓటర్లు వేర్వేరు పోలింగ్ కేంద్రాలకు మారిపోయిన ఘటనలూ విశాఖ, ఎన్టీఆర్ జిల్లాల్లో నమోదు అయ్యాయి. విశాఖలో 26 వేల మంది ఓటర్లు, ఎన్టీఆర్ జిల్లాలో 2,27,906 ఓటర్లకు సంబంధించి ఓటర్లు ఇతర పోలింగ్ కేంద్రాలకు మారింది. గందరగోళం లేకుండా ఈ జాబితాలను సవరించేందుకు కార్యాచరణ చేపట్టామని అన్నారు. ఒకే చోట 3 ఏళ్లు సర్వీసు పూర్తయిన ప్రభుత్వ ఉద్యోగులు, క్రిమినల్ కేసులు నమోదైన వారు, ఈసీ క్రమశిక్షణా చర్యలకు ఆదేశించిన అధికారుల ఎన్నికల విధుల్లో ఉండరు. ఓటర్ల జాబితా రూపకల్పనలో తప్పిదాలకు సంబంధించిన ఇప్పటికే చర్యలు తీసుకున్నాం. ఉరవకొండ, ప్రొద్దుటూరు నియోజకవర్గాల ఈఆర్వోలు, పర్చూరు ఏఈఆర్వో, 1 సీఐ, 3 ఎసీఐలు సస్పెండ్ అయ్యారని.. 50 మంది వరకూ టీఎల్‌ఓలపై క్రమశిక్షణా చర్యలకు ఆదేశాలిచ్చామని తెలిపారు. మరో వైపు ఏపీలో ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్షించేందుకు సీఈసీ రాజీవ్ కుమార్ ఏపీకి రానున్నారు. మంగళవారం .. ఆయనను టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన లీఫ్ పవన్ కల్యాణ్ కలిసి అక్రమాలపై ఫిర్యాదు చేయనున్నారు. అంత కంటే ముందే.. సీఈవో మీనా లేఖ రాయడం ఆసక్తికరంగామారింది.

వైసిపిలో కొనసాగుతున్న ఇన్‌ఛార్జ్‌ల మార్పు

మూడోజాబితా కోసం సిఎం జగన్ కసరత్తు
తాడేపల్లికి చేరుకున్న వైసిపి నేతలు
బైరెడ్డి రాజశేఖర్ రెడ్డికి పిఎంవో నుంచి పిలుపు

అమరావతి యదార్థవాది:వైసీపీ అధిష్ఠానం పలు నియోజకవర్గాల ఇంఛార్జుల మార్పు పక్రియ కొనసాగిస్తోంది. ఇప్పటికే 2 జాబితాలను విడుదల చేసిన సీఎం వైఎస్ జగన్ రెడ్డి మూడో జాబితాను సిద్ధం చేస్తున్నారు. ఇందులో భాగంగా పలువురు వైసీపీ ఎమ్మెల్యేలు, నేతలకు పార్టీ పెద్దల నుంచి పిలుపు వెళ్లింది. ఈ జాబితాలో నందికొట్కూరు, మార్కాపురం, విజయనగరం, కర్నూలు జిల్లా డోన్ నియోజకవర్గ వైసీపీ ఇంఛార్జుల నియామకానికి సంబంధించి అయా నేతలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సోమవారం చర్చించారు. నందికొట్కూరు నియోజకవర్గ వైసీపీ ఇంఛార్జి మార్పు కసరత్తులో భాగంగా నందికొట్కూరు నియోజకవర్గ ప్రస్తుత ఇంఛార్జి బైరెడ్డి సిద్ధార్థరెడ్డికి సీఎంవో నుంచి పిలుపు వెళ్లింది. దీంతో సోమవారం సీఎంవోకు చేరుకుని ముఖ్యమంత్రి జగన్‌ను కలిశారు. నందికొట్కూరు ప్రస్తుత ఎమ్మెల్యే ఆర్థర్ అభ్యర్థిత్వాన్ని బైరెడ్డి వ్యతిరేకిస్తున్న పరిస్థితుల్లో ఎస్సీ రిజర్వ్ స్థానమైన ఇక్కడి నుంచి కొత్త అభ్యర్థి ఎంపికకు చర్చించినట్టు సమాచారం. కాగా బైరెడ్డి ఎవర్ని నిలబెట్టినా జగన్ ఓకే అనే పరిస్థితి ఉందని ఆయన అభిమానులు చెప్పుకుంటున్నారు. మొత్తానికి చూస్తే బైరెడ్డికి జగన్ రెడ్డి కీలక బాధ్యతలే కట్టబెట్టబోతున్నారని అటు మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి నియామకంపై సీఎం కసరత్తు మొదలుపెట్టారు. ఈ మేరకు సీఎం క్యాంప్ కార్యాలయానికి ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి, జల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డిలకు పిలుపు వెళ్లడంతో ఇరువురు నేతలు తాడేపల్లి క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. కాసేపటి క్రితమే ఇరువురు నేతలో సీఎం చర్చలు చేపట్టారు. అలాగే విజయనగరం పార్లమెంట్ ఇంఛార్జి నియామకంపై ఎంపీ బెల్లాన చంద్రశేఖర్‌తో సీఎం జగన్ సమావేశమయ్యారు. సమావేశంలో వైసీపీ ఉత్తరాంధ్ర ఇంఛార్జి వైవి సుబ్బారెడ్డి పాల్గొన్నారు. మరోవైపు కర్నూలు జిల్లా డోన్ నియోజకవర్గ వైసీపీ ఇంఛార్జి నియామకానికి సంబంధించి డోన్ ఎమ్మెల్యే, మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని సీఎం జగన్ సీఎంవోకి పిలిపించినట్లు తెలుస్తోంది. అంతకుముందు.. వైసీపీ పెద్దల పిలుపుమేరకు చింతలపూడి ఎమ్మెల్యే ఎలీజా మరోసారి తాడేపల్లి సీఎం కార్యాలయానికి వచ్చారు. అలాగే చిత్తూరు ఎమ్మెల్యే ఆరాని శ్రీనివాసులు కూడా సీఎంవోకు చేరుకున్నారు. వీరితో పాటు బాపట్ల ఎంపీ నందిగం సురేష్, ఎమ్మెల్సీ దొన్కా మాణిక్య వరప్రసాద్ తాడేపల్లికి వచ్చారు. పార్టీలో జరిగే పరిణామాలపై ఇటీవలే బహిరంగంగానే దొన్కా అసంతృప్తి వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. తనకు సీఎం ను కలిసేందుకు అవకాశం కల్పించడం లేదనే అసంతృప్తితో దొన్కా ఉన్నారు. సీఎం అపాయింట్‌మెంట్ ఇప్పించాలని బహిరంగ సభలో నేతలను దొన్కా కోరారు. ఈ క్రమంలో అధిష్ఠానం పిలుపు మేరకు దొన్కా మాణిక్య వరప్రసాద్ తాడేపల్లి క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. ముందుగా నేతలతో సీఎంవో కార్యదర్శి ధనుంజయరెడ్డి, వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల సమావేశమవుతున్నారు. సర్వే నివేదికలు, మార్పుల విషయాన్ని నేతలతో సజ్జల, ధనుంజయ్ రెడ్డి చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. పరిస్థితి, అవసరాన్ని బట్టి కొందరు ఎమ్మెల్యేలు, నేతలతోనే కలిసేందుకు సీఎం వైఎస్ జగన్ అనుమతిస్తోన్నట్లు సమాచారం.

వందేభారత్‌కు సంక్రాంతి రద్దీ

బోగీలు పెంచాలని దక్షిణమధ్య రైల్వే నిర్ణయం

న్యూఢిల్లీ, : సంక్రాంతి పండుగ సందర్భంగా వందే భారత్ రైళ్లకు డిమాండ్ పెరగనుంది. సమయం దృష్ట్యా త్వరగా వెళ్లాలనుకునే ప్రయాణికులు వందేభారత్ రైళ్లలో ప్రయాణిస్తుంటారు. దీంతో పండుగకి వీటికి ఫుల్ డిమాండ్ పెరుగుతుంది. ఈ క్రమంలో రద్దీకి తగ్గట్టు సంక్రాంతికి వందేభారత్ కోచ్ లు పెంచుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. అంతేగాకుండా రద్దీ దృష్ట్యా పండుగకి దక్షిణమధ్య రైల్వేలో 115 స్పెషల్ ట్రైన్స్ నడుస్తాయని తెలిపింది. సికింద్రాబాద్ మెయిన్ జంక్షన్‌లో పండుగ సందర్భంగా అడిషనల్ స్టాఫ్ తో సెక్యూరిటీని ఏర్పాటు చెశారు. సికింద్రాబాద్ హైదరాబాద్ లింగంపల్లి కాచిగూడ, ప్రధాన రైల్వే స్టేషన్స్ నుంచి స్పెషల్ రైళ్లు నడవనున్నాయి. జనవరి 7 నుంచి 20 వరకు సౌత్ సెంట్రల్ పరిధిలో ఈ రైళ్లు నడుస్తాయి. ఇప్పటికే ట్రైన్లలో విపరీతమైన వెయిటింగ్ లిస్ట్ నుంది. స్పెషల్ ట్రైన్స్ కాకుండా 470 రైళ్లు జనవరి మొత్తం నడవనున్నాయి. ఇవి దేశ వ్యాప్తంగా పలు ప్రాంతాలకు వెళ్తాయి. అయితే స్పెషల్ రైళ్లలో అదనపు చార్జీలు ఉంటాయి. ఏపీలోని విశాఖ, శ్రీకాకుళం, కాకినాడ, నర్సాపూర్,తిరుపతి వంటి ప్రధాన రూట్లలో స్పెషల్ డిమాండ్ ను బట్టి ట్రైన్లను అపరేట్ చేయనున్నారు. ఎంటీఎస్ వెబ్ సైట్, యూటీస్ మొబైల్ యాప్ ద్వారా ట్రైన్స్ టికెట్స్ అందుబాటులో ఉండనున్నాయి.

రాజకీయాల కోసం దేశ భద్రతను పణంగా పెట్టారంటూ తీవ్రంగానే మండి పడుతుంది. ఈ మరకను పోగొట్టుకునేందుకు కాంగ్రెస్ చేసిన ప్రయత్నాల్లో ఒకటి..అధ్యక్ష పదవిని గాంధీ కుటుంబానికి చెందిన వ్యక్తికి కాకుండా వేరే వ్యక్తికి అప్పగించడం. దళిత నేత, పార్టీకి ఎన్నో ఏళ్లుగా సేవలందిస్తున్న మల్లికార్జున్ ఖర్గేని ఎన్నుకుంది. దాదాపు ఏడాదిగా ఆయన ఈ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వెనకబడిన వర్గానికి చెందిన ఓ కీలక నేతకు పార్టీ పగ్గాలు అప్పగించి తమ పార్టీ సిద్ధాంతం మారిపోయిందనే సంకేతాలిచ్చింది కాంగ్రెస్. "ఖర్గే కీలుబొమ్మ మాత్రమే" అని బీజేపీ విమర్శలు చేస్తున్నా పట్టించుకోలేదు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీని సంప్రదించకుండా ఆయన ఏ నిర్ణయం తీసుకోకపోవచ్చు. కానీ...ఇప్పటి వరకూ హైకమాండ్‌తో విభేదాలు మాత్రం లేవు. విధేయుడిగా ఉంటూనే సలహాలు సూచనలు ఇస్తున్నారు. ఎన్నికల మేనిఫెస్టో తయారు చేయడం నుంచి ప్రచారం వరకూ ప్రతి విషయంలోనూ జోక్యం చేసుకుంటున్నారు. పార్టీని గాడిలో పెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఎన్నికల ఫలితాల సంగతి ఎలా ఉన్నా గతంతో పోల్చుకుంటే కొంతలో కొంతైనా కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగిందని పార్టీ వర్గాలు చాలా ధీమాగా చెబుతున్నాయి. అయితే...ఈ మధ్య జరిగిన 5 రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు మాత్రం కాంగ్రెస్‌ని డీలా పడేశాయి. మూడు రాష్ట్రాల్లో బీజేపీయే అధికారంలోకి వచ్చింది. మిగతా రాష్ట్రాల పరిస్థితి ఎలా ఉన్నా రాజస్థాన్‌లో అంతర్గత కలహాలు కాంగ్రెస్‌ని బాగా దెబ్బ తీశాయి. "కాంగ్రెస్ అంటే ఇంతే" అనే మచ్చ తెచ్చి పెట్టాయి. ఇప్పుడిదే అంశంపై ఫోకస్ పెట్టారు మల్లికార్జున్ ఖర్గే. అందుకు కారణం మరి కొద్ది నెలల్లోనే లోక్‌సభ ఎన్నికలు జరగనుండడం. జరిగిందేదో జరిగింది..ఇక జరగాల్సింది చూడండి అని పార్టీ నేతలకు హితోపదేశం చేస్తున్నారు ఖర్గే. ఈ ఎన్నికలకు మిగిలింది మూడు నెలలే. అందుకే ఇప్పటి నుంచే కార్యకర్తల్ని సిద్ధం చేసి టన్ను తీరాలని. అధ్యక్ష పదవి వచ్చిన తరవాత తెలిసారా సార్వత్రిక ఎన్నికలను ఎదుర్కోబోతున్నారు. ఇలాంటి సమయంలోనే హైకమాండ్ ఖర్గేపై చాలా అంచనాలే పెట్టుకుంటుంది. ఆ అంచనాలను ఖర్గే అందుకుంటారా లేదా అన్నదే ఇక్కడ కీలకమైన విషయం. ఇటీవల జరిగిన మీటింగ్‌లో ఖర్గే చెప్పిన ముఖ్యమైన విషయం ఏంటంటే..మైక్రో మేనేజ్‌మెంట్. అంటే పోలింగ్ బూత్‌లోని ఓటర్లను వర్గీగతంగా కలవడం. ఎక్కడెక్కడ ఏయే వర్గాల వాళ్లు ఎక్కువగా ఉన్నారో తెలుసుకోవడం. దాని ఆధారంగా వ్యూహాలు సిద్ధం చేసుకోవడం. ఇదీ ప్రణాళిక. ఇదే సమయంలో చాలా ముఖ్యమైన విషయం చెప్పారు ఖర్గే. "అంతర్గత సమస్యల్ని అనవసరంగా బయట పడేయొద్దు" అని. ఎన్సీ, ఎస్టీ, ఓబీసీ సహా మైనార్టీ ఓట్లపైనే మల్లికార్జున్ ఖర్గే ఎక్కువగా దృష్టి పెట్టారు. కొన్ని చోట్ల వాళ్ల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందన్నది ఆయన చేస్తున్న వాదన. ఖర్గే ముందున్న అతి పెద్ద సవాళ్లలో మరోటి ఇండియా కూటమిలో లీలికలు రాకుండా చూసుకోవడం. ఇది చాలా పెద్ద టాస్క్. ఎన్నికేసి ఢీకొట్టాలంటే కూటమిగానే కలిసుండాలన్నది కాంగ్రెస్ సిద్ధాంతం. గెలుపోటముల సంగతి పక్కన పెడితే ఈ అలోచన సరైందే అయ్యుండొచ్చు. కానీ...కూటమిలో చివరి వరకూ విభేదాలు రాకుండా ఉంటాయా అన్నది అనుమానమే. ఇప్పటికే కాస్త రుసరుసలు మొదలయ్యాయి. సీట్ల షేరింగ్ విషయంలో ఖర్గే ఏం చేయనున్నారన్నది ఉత్కంఠ రేపుతున్న అంశం. సీట్లు షేరింగ్‌లో ఇంకా క్లారిటీ రాకముందే ప్రధాని అభ్యర్థిత్వం చర్చ జరుగుతోంది. పైగా...మల్లికార్జున్ ఖర్గేని ప్రధాని అభ్యర్థిగా ప్రతిపాదించారు మమతా బెనర్జీ, అరవింద్ కేజ్రీవాల్. ఈ ప్రతిపాదనలపై ఖర్గే స్పందించిన తీరు చూస్తుంటే ఆయనకీ ప్రధాని అభ్యర్థిగా నిలబడడం ఆసక్తిగానే ఉన్నట్టు అనిపిస్తోంది. మోదీని ఎదుర్కోవడమే తన తొలి కర్తవ్యం అని..మిగతావి ఎలా జరిగితే అలా జరుగుతాయని అన్నారే తప్ప ఆ ప్రతిపాదనల్ని కొట్టిపారేయలేదు. నిజంగా ఆ పోటీకి అర్హుడే అని పార్టీ వర్గాలు కూడా గట్టిగానే చెబుతున్నాయి. ఏడాది కాలంలోనే పార్టీని తన గ్రిప్‌లో పెట్టుకోగలిగారు. సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీలకు నమ్మిన బంటుగా ఉండడమే కాకుండా... మిగతా ప్రతిపక్షాలతో కమ్యూనికేషన్‌ని మెంటగిలిగారు. వీటికి తోడు కర్ణాటక, తెలంగాణలో విజయం సాధించడం వెనక ఖర్గే పాత్ర తప్పకుండా ఉంది. రెండు చోట్ల మేనిఫెస్టోలు అంత బాగా ప్రజల్లోకి వెళ్లాయంటే అందుకు కారణం ఖర్గే. ఈ రెండు రాష్ట్రాల్లోనూ ఆయన వ్యూహాలు ఫలించాయి. కానీ ఉత్తరాదిలో మాత్రం ఈ స్ట్రాటెజీ వర్కౌట్ కాలేదు. రాజస్థాన్‌లో సచిన్ పైలట్, అశోక్ గహ్లోట్ మధ్య ఉన్న విభేదాలను ఆయన పూర్తి స్థాయిలో పరిష్కరించలేకపోయారన్న వాదనలూ ఉన్నాయి. అయితే..అంతకు ముందు కాంగ్రెస్ జనరల్ సెక్రటరీలు రణ్‌దీప్ సింగ్ సుర్జేవాలా, జైరాం రమేశ్ మధ్య ఉన్న వైరంతో పార్టీకి ఎలాంటి హాని కలగకుండా జాగ్రత్త పడడంలో మాత్రం సక్సెస్ అయ్యారు మల్లికార్జున్ ఖర్గే. అంతే కాదు. బీజేపీ ఎక్కువైతే బలహీనంగా ఉందో అక్కడ స్ట్రాంగ్‌గా తమ వైపు తిప్పుకోడంలో ఖర్గే సిద్ధహస్తుడు అన్న పేరుంది.ఇక రాహుల్ గాంధీ చేపట్టనున్న భారత్ న్యాయ్ యాత్రనీ దగ్గరుండి పరిశీలించనున్నారు. ఇది కాంగ్రెస్ ఫేట్‌ని తప్పకుండా మారుస్తుందన్న ధీమాతో ఉన్నారాయన. కానీ...ఇం డియా కూటమి చివరి వరకూ విడిపోకుండా కలిపి ఉంచే పెద్ద బాధ్యత ఖర్గేపైనే ఉంది. ఏ మాత్రం తేడా వచ్చినా అది పార్టీపైనే కాకుండా యావత నాయకత్వంపైనా ఇంపాక్ట్ చూపిస్తుంది. ఇప్పుడు అసలు సిసలు సవాల్...లోక్‌సభ ఎన్నికల్లో అభ్యర్థులను ఎంచుకోవడం. అలకలు, అసంతృప్తులు లేకుండా జాగ్రత్త పడడం కత్తిమీద సామే. ఈ ఫేజ్‌ని ఆయన ఎలా దాటుతారా అన్నదే చూడాల్సి ఉంది.

చంద్రబాబు దూరదృష్టితో అభివృద్ధి

జగన్ పాలనలో దోపిడీకి తెర
ఆర్థిక వ్యవస్థ దివాళాతో అప్రతిష్ట
మండిపడ్డ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

అనంతపురం, యదార్థవాది: చంద్రబాబునాయుడు ఎంతో ముందు చూపుతో రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తే..జగన్ ధనయజ్ఞం చేస్తున్నారని టిడిపి సీనియర్ నేత ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మండిపడ్డారు. మద్యనిషేధం కాస్తా కాసులవేట పథకంగా మారిందన్నారు. ఆర్థికంగా రాష్ట్రం దివాళా తీసిందన్నారు. ఇకపోతే గత ఐదేళ్లలో అభివృద్ధి ఆగిందని అన్నారు. ఒక్క రోడ్డు కూడా వేయలేని దుస్థితిని చూశామని అన్నారు. చంద్రబాబు హయాంలో రాయలసీమకు నీటి తరలింపు కోసం ముచ్చుమర్రి చేపట్టి నీటి తరలింపును సాకారం చేశారని అన్నారు. హంద్రీ-నీవా ద్వారా కుప్పంకు నీళ్లు ఇవ్వాలని లక్ష్యంతో పుంగనూరు నుంచి కుప్పం వరకు రూ.800 కోట్లు ఖర్చుచేసి కాలువలు, కల్వర్టులు, బ్రిడ్జిలు కట్టించారని తెలిపారు. పులివెందులకు గండికోట నుంచి నీళ్లు ఇచ్చినట్లు తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మట్టి పనులు చేపట్టి జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞం చేశారన్నారు. రాయలసీమ జిల్లాలను సస్యశ్యామలం చేసేందుకు ప్రాజెక్టులు చేపట్టిన ఘనత చంద్రబాబుదే అని అన్నారు.గోదావరిలో 1000 టీఎంసీల నీళ్లు వృథాగా సముద్రంలో కలుస్తున్నాయని, వాటిని వాడుకుని రాయలసీమకు నీళ్లు తేవాలని పట్టిసీమ కడితే దానిపై లేనిపోని ఆరోపణలు చేయడం తగదన్నారు. పట్టిసీమ ద్వారా 16 లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చి వంటలు కాపాడిన ఘనత నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడేనన్నారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేసే అవస్థలు లేకుండా అనాడు చర్యలు తీసుకున్న ఘనత చంద్రబాబుదని అన్నారు. రాజకీయాలకతీతంగా ప్రతి లబ్దిదారునికి రేషన్‌కార్డులు, పింఛన్లు అందించిన ఘనత తెదేపాకే దక్కిందన్నారు. ప్రతి పేదకుటుంబం సంక్రాంతిని ఆనందంగా జరుపుకోవాలనే లక్ష్యంతో అనాడు చంద్రబాబునాయుడు సంక్రాంతి కానుకలను అందిస్తే ఇప్పుడు రేషన్ కూడా రాని దుస్థితి కల్పించాన్నారన్నారు. మహిళలకు ఏపిలో రక్షణ లేకుండా పోయిందని కేశవ్ అన్నారు. చంద్రబాబునాయుడును విమర్శించే స్థాయి వైకాపా నేతలకు లేదని పేర్కొన్నారు.

నేడు ప్రవాస భారతీయుల దినోత్సవం

ప్రవాస భారతీయుల దినోత్సవం భారతదేశ అభివృద్ధికి విదేశీ భారతీయ వర్గాల సహకారాన్ని గుర్తించడానికి భారతదేశపు రిపబ్లిక్ ద్వారా జనవరి 9 న ఏటా జరిగే వేడుక రోజు. జనవరి 9, 1915 న దక్షిణాఫ్రికా నుంచి మహాత్మా గాంధీ తిరిగి ముంబై కి తిరిగి వచ్చిన సందర్భంగా ప్రవాస భారతీయుల దినోత్సవము జరుపుకొనబడుతున్నది. 2003 లో స్థాపించబడి, ఇది భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ మరియు ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సమాఖ్య , భారత పరిశ్రమల సమాఖ్య, నార్త్ ఈస్టర్న్ రీజియన్ యొక్క అభివృద్ధి మంత్రిత్వ శాఖ చేత స్పాన్సర్ చేయబడింది.

ఒక వేడుక కార్యక్రమం ఒక భారతీయ నగరంలో ప్రతి సంవత్సరం 7-9 జనవరి న జరుగుతుంది: ఇండియన్ ప్రవాసుల సంబంధించిన సమస్యల నివారణ మరియు ప్రవాసీ భారతీయ సన్మాన పురస్కారాలను అందించబడుతున్నాయి. 2013లో 11 వ ప్రవాస భారతీయుల దినోత్సవము 7-9 జనవరి కొచ్చిలో జరిగింది . మారిషస్ అధ్యక్షుడు, రాజ్కేశ్వర్ పుర్రీగ్ అధికారిక ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వ్యవహరించాడు. 2014 లో ప్రవాస భారతీయుల దినోత్సవము న్యూఢిల్లీలో జరిగింది, 51 దేశాల నుండి 1,500 మంది ప్రతినిధులు హాజరయ్యారు. మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ప్రవాసీ భారతీయ సమ్మాన్ అవార్డులను ఇచ్చారు. 12వ ప్రవాస భారతీయుల దినోత్సవము 2014 జనవరి 7-9 న న్యూ ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లో జరిగింది. 13వ ప్రవాస భారతీయుల దినోత్సవము గుజరాత్లోని గాంధీనగర్లోని మహాత్మా మందిర్ వద్ద జనవరి 7-9, 2015 న జరిగింది. 14వ ప్రవాస భారతీయుల దినోత్సవము 2016 7-9 జనవరిలో న్యూఢిల్లీలో జరిగింది. 15వ ప్రవాస భారతీయుల దినోత్సవము 2017 7-9 జనవరిలో కర్ణాటకలోని బెంగళూరులో జరిగింది. ప్రాంతీయ ప్రవాస భారతీయుల దినోత్సవము 2018 6-7 జనవరి 6-8 న సింగపూర్, మరీనా బే సాండ్స్లో జరిగింది.

9, జనవరి
Pravasi Bharatiya Divas
ప్రవాస భారతీయుల దినోత్సవం

వైసిపిలో కొనసాగుతున్న ఇన్‌ఛార్జ్‌ల మార్పు

మూడోజాబితా కోసం సిఎం జగన్ కసరత్తు
తాడేపల్లికి చేరుకున్న వైసిపి నేతలు
బైరెడ్డి రాజశేఖర్ రెడ్డికి సిఎంవో నుంచి పిలుపు

అమరావతి, యదార్థవాది: వైసీపీ అధిష్ఠానం పలు నియోజకవర్గాల ఇంఛార్జుల మార్పు ప్రక్రియ కొనసాగిస్తోంది. ఇప్పటికే 2 జాబితాలను విడుదల చేసిన సీఎం వైఎస్ జగన్ రెడ్డి మూడో జాబితాను సిద్ధం చేస్తున్నారు. ఇందుకోసం సన్నాహాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా పలువురు వైసీపీ ఎమ్మెల్యేలు, నేతలకు పార్టీ పెద్దల నుంచి పిలుపు వెళ్లింది. ఈ జాబితాలో నందికొట్కూరు, మార్కాపురం, విజయనగరం, కర్నూలు జిల్లా డోన్ నియోజకవర్గ వైసీపీ ఇంచార్జుల నియామకానికి సంబంధించి ఆయా నేతలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సోమవారం చర్చించారు. నందికొట్కూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి మార్పు కసరత్తులో భాగంగా నందికొట్కూరు నియోజకవర్గ ప్రస్తుత ఇంచార్జి బైరెడ్డి సిద్ధార్థరెడ్డికి సీఎంవో నుంచి పిలుపు వెళ్లింది. దీంతో సోమవారం సీఎంవోకు చేరుకుని ముఖ్యమంత్రి జగన్‌ను కలిశారు. నందికొట్కూరు ప్రస్తుత ఎమ్మెల్యే ఆర్థర్ అభ్యర్థిత్వాన్ని బైరెడ్డి వ్యతిరేకిస్తున్న పరిస్థితుల్లో ఎస్సీ రిజర్వ్డ్ స్థానమైన ఇక్కడి నుంచి కొత్త అభ్యర్థి ఎంపికపై చర్చించినట్టు సమాచారం. కాగా బైరెడ్డి ఎవర్ని నిలబెట్టినా జగన్ ఓకే అనే పరిస్థితి ఉందని అయన అభిమానులు చెప్పుకుంటున్నారని. మొత్తానికి చూస్తే బైరెడ్డికి జగన్ రెడ్డి కీలక బాధ్యతలే కట్టబెట్టబోతున్నారని రాజకీయ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అటు మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి నియామకంపై సీఎం కసరత్తు మొదలుపెట్టారు. ఈ మేరకు సీఎం క్యాంప్ కార్యాలయానికి ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి, జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డిలకు పిలుపు వెళ్లడంతో ఇరువురు నేతలు తాడేపల్లి క్యాంప్ కార్యాలయానికి చేరుకున్నారు. కాసేపటి క్రితమే ఇరువురు నేతలో సీఎం చర్చలు చేపట్టారు. అలాగే విజయనగరం పార్లమెంట్ ఇంచార్జి నియామకంపై ఎంపీ బెల్లాన చంద్రశేఖర్‌తో సీఎం జగన్ సమావేశమయ్యారు. సమావేశంలో వైసీపీ ఉత్తరాంధ్ర ఇంచార్జి వైవి సుబ్బారెడ్డి పాల్గొన్నారు. మరోవైపు కర్నూలు జిల్లా డోన్ నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి నియామకానికి సంబంధించి డోన్ ఎమ్మెల్యే మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని సీఎం జగన్ సీఎంవోకి పిలిపించినట్లు తెలుస్తోంది. అంతకుముందు.. వైసీపీ పెద్దల పిలువుమేరకు చింతలపూడి ఎమ్మెల్యే ఎలీజా మరోసారి తాడేపల్లి సీఎం కార్యాలయానికి వచ్చారు. అలాగే చిత్తూరు ఎమ్మెల్యే అరాని శ్రీనివాసులు కూడా సీఎంవోకు చేరుకున్నారు. వీరితో పాటు బాపట్ల ఎంపీ నందిగం సురేష్, ఎమ్మెల్సీ దొక్కా మాణిక్య వరప్రసాద్ తాడేపల్లికి వచ్చారు. పార్టీలో జరిగే పరిణామాలపై ఇటీవలే బహిరంగంగానే దొక్కా అసంతృప్తి వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. తనకు సీఎం ను కలిసేందుకు అవకాశం కల్పించడం లేదనే అసంతృప్తితో దొక్కా ఉన్నారు. సీఎం అపాయింట్‌మెంట్ ఇప్పించాలని బహిరంగ సభలో నేతలను దొక్కా కోరారు. ఈ క్రమంలో అధిష్ఠానం పిలుపు మేరకు దొక్కా మాణిక్య వరప్రసాద్ తాడేపల్లి క్యాంప్ కార్యాలయానికి చేరుకున్నారు. ముందుగా నేతలతో సీఎంవో కార్యదర్శి ధనుంజయరెడ్డి, వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల సమావేశమవుతున్నారు. సర్వే నివేదికలు, మార్పుల విషయాన్ని నేతలతో సజ్జల, ధనుంజయ్ రెడ్డి చర్చిస్తున్నట్లు తెలుస్తోంది.

ఆలయభూములు అన్యాక్రాంతం

సికింద్రాబాద్‌యదార్థవాది: సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం తిరుమలగిరిలోని లాల్ బజార్ ఉన్న అతి పురాతన మైన దారిత్రాత్మకమైన అమ్మవారు మహంకాళి దేవాలయం వద్ద ఉన్న భూమి కబ్జాపు గురవుతుందని కొందరు భక్తులు, స్థానిక నాయకులు నిరసన వ్యక్తం చేశారు. సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ పవిత్రమైన ఈ దేవాలయ భూమిని ప్రభుత్వము అధికారులు ఎండోమెంట్ అధికారులు పరిరక్షించాలని వారు డిమాండ్ చేశారు .ఈ సందర్భంగా స్థానికులకు మద్దతుగా విచ్చేసిన టికెపి నాయకురాలు నాగినెని సరిత ,స్థానిక నాయకుడు ప్రవీణ్ గౌడ్, మల్లేష్, చక్రవర్తాచలం మాట్లాడుతూ... ఈ దేవాలయం భూమి సుమారు మూడున్నర ఎకరాలు పైగా ఉందని ఒక ఎకరం నరా పేరుమాలు దేవాలయం కు మరో ఎకరం నరా మహంకాళి దేవాలయంకు పేరుమాళ్ళ అనే మహిళ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ భూమి సర్వే నెంబర్ 21 బై వన్ ,21 బై టు, 22 బై వన్ లలో ఉన్న భూమి కొందరు నాయకులుగా చలామణి అవుతున్నవారు కబ్జా చేస్తూ నిర్మాణాలకు సన్నద్ధమయ్యారని వారు ఆరోపించారు .ఒకసారి ఈ భూమిని కొందరు దాతలు దేవాలయానికి దానం చేశారని తిరిగి ఆ దానం చేసిన వారసులు తమకు అమ్మరని రిజిస్ట్రేషన్ అయిపోయిందని ప్రచారం చేస్తూ నాయకుల మని చెప్పుకునే వారు కొందరు భూమిపై మట్టి పోస్తూ సదును చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారనీ ఆరోపించారు. మహంకాళి దేవాలయము కనకదుర్గమ్మ దేవాలయం పేర్లతో ఈ ప్రాంతంలో భక్తులు కోలుసుకుంటారని బోనాలు, వివిధ పండగలకు ప్రత్యేక పూజలు చేస్తూ అమ్మవారి దీవెనలు భక్తులు పొందుతుంటారని అన్నారు. చరిత్ర కలిగిన ఈ దేవాలయ భూమిని కబ్జా గురికావడం వల్ల భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని స్థానికుల ఆరోపణ.

పాతబస్తిలో యువతిపై అత్యాచారం

హైదరాబాద్‌యదార్థవాది: హైదరాబాద్ పాతబస్తీ బండ్లగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్తామని యువతి పై ఇద్దరు యువకుల అత్యాచారం జరిపారు. అత్యాచారం ఘటన అలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధిత యువతి బండ్లగూడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. బండ్లగూడ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. సూర్యపేట కు చెందిన బాధితురు రాలు ఇంట్లో గొడవపడి రాత్రి దిన్సు లో హైదరాబాద్ చేరుకుంది. రోడ్ పై నుండి వెళ్తుండగా ఇద్దరు యువకులు అపి వివరాలు అడగగా తనకి దెగ్గరలోని పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లాలని కోరింది. పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్తామని చెప్పిబైక్ పై కూర్చోబెట్టకొని బండ్లగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ గోదౌన్ కు తీసుకెళ్లి ఇద్దరు అత్యాచారం చేరని ఫిర్యాదులో పేర్కొంది.

న్యూఢిల్లీ.: రాత్రివేళ ఓ రెండు పెగ్గులు (మద్యపానం) వేస్తేనే నిద్ర పడుతుందన్న దాంట్లో నిజం లేదని తాజా అధ్యయనం ఒకటి తేల్చింది. అంతేకాదు.. రోజూ సాయంత్రం అల్కహాల్ తీసుకోవటం వల్ల సరుగు వ్యక్తి గాఢ నిద్రకు దూరమవుతాడని, అతడిలో నిద్రపోయే విధానం దెబ్బతింటుందని అధ్యయనం పేర్కొన్నది. బ్రిటన్‌లో 4 వేల మందిపై పరిశోధకులు నెల రోజులపాటు ప్రయోగాలు జరపగా, అధ్యయన వివరాల్ని 'ద వాషింగ్టన్ పోస్ట్' తాజాగా వెల్లడించింది. అల్కహాల్ తీసుకోవటం ఆపేసిన తర్వాత గాఢంగా నిద్ర పోతున్నామని, ముందున్న సమస్యలు, ఆటంకాలు పోయాయని 56 శాతం మంది చెప్పారట. బ్రిటన్‌లో సీనియర్ సైంటిఫిక్ అడ్వయిజర్‌గా ఉన్న ఆరాన్ వైట్ మాట్లాడుతూ, 'అల్కహాల్‌ను వదిలేస్తే ఇంతకు ముందున్న గాఢ నిద్రను పొందొచ్చు. కొంతమంది ఉదయాన్నే నిద్రలేవటం మొదలవుతుంది' అని అన్నారు. అమెరికన్ అకాడమీ ఆఫ్ స్లీప్ మెడిసిన్ అధికార ప్రతినిధి, క్లినికల్ సైకాలజిస్ట్ జెన్నిఫర్ మార్నీ మాట్లాడుతూ, 'రాత్రి సమయంలో ఒక సగం గ్లాస్ వైన్ తీసుకుంటే.. నిద్రపై ప్రభావం చూపుతున్నది. కొన్నేండ్ల క్రితం అల్కహాల్ తీసుకోవటాన్ని ఆపేసి.. నన్ను నేను పరిశీలించుకున్నా సాయంత్రం ఒక్క గ్లాస్ వైన్ ఆపేశా. రాత్రి నిద్ర ఎంతగానో మెరుగుపడింది' అని అన్నారు. క్రమంగా మద్యపానాన్ని విడిచిపెడితే మెరుగైన, మంచి నిద్రను పొందొచ్చునని పరిశోధకులు తెలిపారు.

సమాజహితం కోసం అందరము సమస్యలపైకలిసి పనిచేద్దాం

పాల్గంచ జనవరి 8: కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని పిలుపు

యదార్థవాది: క్రిస్టియన్ మైనార్టీ సంస్థల సమాజంలో శాంతి స్థాపనకు కృషి చేయడం అభినందనీయమని, సమాజహితం కోసం వారు చేస్తున్న కృషికి తనవంతు సహకారాన్ని అందిస్తానని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. బెరాక చర్చ్ నందు ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్న కూనంనేని మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించినందుకు కృతజ్ఞుడ్ని ఉంటానని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాను అన్నారు. తాను ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో నియోజకవర్గం లోఅనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని, గతం కంటే మరింత అభివృద్ధి చేసేందుకు, ప్రభుత్వం నుంచి పెద్ద మొత్తంలో నిధులు రాబట్టేందుకు ఇప్పటికే ప్రణాళిక రూపొందించామని అన్నారు. నియోజవర్గంలో మరింత అభివృద్ధి సాదించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రతి గ్రామానికి, వార్డుకు కనీస మౌలిక వసతులు కల్పించడంతోపాటు, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందించేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కెసాలీర్ పాషా, పట్టణ కార్యదర్శి అదుసుమిల్లి సాయిబాబు, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు దుగ్గిరాల సుధాకర్, గుండాల నాగరాజు, నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, శనగరపు శ్రీనివాస్ రావు, జట్టి వెంకట్టరావు, ప్రైయర్లిరి, జకరయ్య, ఎస్.కెసాపా, బెరాక చర్చ్ సభ్యులు బ్రదర్ బజాక్, మోజేష్ చారి, నాగేశ్వరరావు, సుగుణరావు, ప్రసాదరావు, స్తొమిదాస్, జాకబ్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో మాజీ మంత్రి మేనల్లుడివీరంగం

హైదరాబాద్, జనవరి 8: కట్టుబ్లిలోని కేపీహెచ్ బీ కాలనీ ఫోరం మాల్ సర్కిల్ వద్ద సోమవారం తెల్లవారుజామున ఓ కారు బీభత్సం సృష్టించింది. మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మేనల్లుడు అగ్రజ్ ఫుల్లుగా మద్యం సేవించి నలుగురు స్నేహితులతో కలిసి కారు నడిపి హల్ చల్ చేశారు. ఈ క్రమంలో రాంగ్ రూట్ లో కారును నడిపి ఓ బైక్ ను ఢీకొట్టగా.. ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని గుర్తించిన స్థానికులు ఆస్పత్రికి తరలించారు. ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు అగ్రజ్ ను అరెస్ట్ చేసి బ్రీత్ అనలైజర్ పరీక్ష చేశారు. అందులో 90 శాతం ఆల్కహాల్ సేవించినట్లుగా తేలింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు. అగ్రజ్ సహచరులమైనా కేసు నమోదైంది. బాధితులు సేల్స్ మ్యాన్ బన్సర్లీలాల్ (24), మరో వ్యక్తి దురుచంద్ (33)గా గుర్తించారు.మరోవైపు, నగరంలోని బాలనగర్ లో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. ఐడీఎల్ చౌరస్తా డీ మార్ట్ వద్ద వేగంగా దూసుకొచ్చిన బైక్ డీసీఎం వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న అఖిల్ (23) అక్కడికక్కడే మృతి చెందాడు. వెనుక కూర్చున్న మరో వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అతివేగమే ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారుఅటు, శంషాబాద్ ఎయిర్ పోర్టులో మందుబాబులు సోమవారం వీరంగం సృష్టించారు. నగరానికి చెందిన నలుగురు వ్యక్తులు ఎయిర్ పోర్టులోని ఎలో ఫ్లైజా బార్ లో ఫుల్లుగా మద్యం సేవించి పార్కింగ్ ప్లేస్ వద్ద హల్ చల్ చేశారు. సిబ్బందిపై దాడి చేశారు. అనంతరం పారిపోయేందుకు యత్నిస్తుండగా సీఐఎస్ఎఫ్ సిబ్బంది బారికేడ్లు అడ్డు పెట్టి అడ్డుకున్నారు. కారులో ఉన్న నలుగురిని అదుపులోకి తీసుకోగా మరికొంతమంది పరారయ్యారు. పట్టుబడిన నిందితులను శంషాబాద్ పోలీసులకు అప్పగించారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



హైదరాబాద్ యదార్థవాది: రాష్ట్రంలోని పట్టణాల సమగ్రాభివృద్ధికి నిబద్ధతతో కూడిన ప్రయత్నాన్ని రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిదేండ్లుగా కొనసాగిస్తున్నది. అదే నేడు తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిపింది. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు పట్టణాల్లో అభివృద్ధి జోరందుకున్నది. పరిపాలనా సంస్కరణలు, నూతన చట్టాలు, నిరంతరం నిధుల వంటి అనేక పద్ధతుల్లో పట్టణాలను అభివృద్ధికి చిరునామాగా మారుస్తున్నది. కేం ద్ర ప్రభుత్వం నిర్వహించే సర్వేల్లో ఎం పిక కాబడే ఉత్తమ గ్రామ పంచాయతీ లు, ఉత్తమ పట్టణాలు, ఉత్తమ జిల్లాలన్నీ తెలంగాణలోనే ఉంటున్నాయి. స్వచ్ఛ సర్వేక్షణ్ పేరుతో కేంద్రం చేపడుతున్న సర్వేలో రాష్ట్రంలోని నగరాలు అగ్రగామి గా నిలుస్తున్నాయి. పట్టణీకరణలో దేశంలోనే తెలంగాణ ఐదవ స్థానంలో ఉన్నదంటే నగర కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ఎవరూ కాదనలేని సత్యం. పట్టణాభివృద్ధి శాఖ చేపడుతున్న కార్యక్రమాలు అద్భుతంగా ఉ న్నాయం టూ పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణశాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సైతం ప్రశంసించడం విశేషం. దేశంలోనైనా, రాష్ట్రంలోనైనా పట్టణాభివృద్ధి సవాలుతో కూడుకున్నది. ఈ దిశగా ప్రభుత్వాలు, ప్రభుత్వాధికారులు వినూత్నమైన ఆలోచనలతో ముందు కు వస్తేనే శీఘ్రమైన పట్టణాభివృద్ధి సాధ్యమవుతుం ది. సీఎం కేసీఆర్ ఆలోచనలు, మంత్రి కేటీఆర్ మార్గదర్శకం, మున్సిపల్‌శాఖ ముఖ్య కార్యదర్శి ఆచరణాత్మకంలో రాష్ట్ర పట్టణ ప్రగతి దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నది. తెలంగాణ ఏర్పడిన తొమ్మిదేండ్ల కాలంలోనే దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఎన్నో అంశాల్లో గణనీయమైన అభివృద్ధి సాధ్యమైంది. తెలంగాణ ప్రభుత్వం విప్లవాత్మకమైన మున్సిపల్ చట్టం-2018 తీసుకొచ్చి పలు సంస్కరణలను చేపట్టింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొత్తగా 68 మున్సిపాలిటీలు, ఏడు కార్పొరేషన్లు, పలు పట్టణాభివృద్ధి సంస్థలను ఏర్పా టుచేశారు. అంతేకాదు, భవన నిర్మాణ అనుమతులు, లే అవుట్ అనుమతుల్లో వేగం, పారదర్శకత కోసం తీసుకొచ్చిన టీఎస్ బీపాస్ వంటి చట్టాలు దేశానికి మార్గదర్శకంగా మారాయి. టీఎస్ బీపాస్ ద్వారా 2.45 లక్షల దరఖాస్తులకు అనుమతులు ఇచ్చింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత పచ్చదనం గణనీయంగా పెరిగింది. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం అటవీ విస్తీర్ణం పెరగడానికి దోహదపడింది. గతం కంటే 7 శాతం అదనంగా పచ్చదనం పెరిగినట్టు 'ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా' ప్రకటించింది. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు హెచ్ఎండీఏ పరిధి లో చేపట్టిన అర్బన్ గ్రీన్ కవర్ అవరేషన్ సర్కిసయ్యిం ది. ఏకరూ పరల్ గ్రీన్ సిటీ అవార్డు-2022 హైదరాబాద్‌కు దక్కింది. పట్టణాల్లో ప్రకృతి వనాలు విలెజ్ యి. నగర శివారులో 60 వేల ఎకరాల్లో 59 అర్బన్ ఫారెస్టు బ్లాక్స్ ఉ ండగా, ఇందులో నగరవాసులకు అనువుగా 16 బ్లాక్‌లను అభివృద్ధి చేశారు. హైదరాబాద్‌ను మరింత ఉన్నత జీవన ప్రమాణాలు గల నగరంగా మార్చడంలో ప్రభుత్వం సఫలీకృతమైంది. హైదరాబాద్ మహా నగరంలో రోజూ ఉత్పత్తయ్యే మురుగు నీటిని జలమండలి ఇప్పటికే శుద్ధి చేస్తున్నది. దీన్ని మరింత విస్తరించేందుకు మరో అదుగు ముం దుకేసింది. నగరంలోని పలుచోట్ల రూ.3,866.41 కోట్ల వ్యయంతో కొత్తగా 31 మురుగు నీటి శుద్ధి కేం ద్రాలు (ఎస్టీపీ) నిర్మిస్తున్నది. వీటిని 3 ప్యాకేజీల్లో 5 సర్కిళ్లలో నిర్మిస్తున్నారు. వీటి నిర్మాణం ద్వారా పరీవాహక ప్రాంతాల్లో మురుగు ప్రవాహాన్ని నిరోధించడం, 100 శాతం మురుగును శుద్ధిచేయడం, ఆ నీటి ని చెరువులు ఇతర వనరులకు పంపింప వాలిని పరిరక్షిస్తారు. అంతేకా కుండా భూగర్భ జలాలు కలుషి తం కాకుండా.. పర్యావరణం, ప్రజారోగ్యంపై ఎ లాంటి దుష్ప్రభావాలు ఉండకుండా జాగ్రత్త తీసుకుంటున్నారు. వీటి ద్వారా రోజూ 1,282 మిలియన్ లీట ర్ల మురుగునీటిని శుద్ధి చేయవచ్చు. కృష్ణా, గోదావరి నదుల నీటిని నగరానికి తీసుకురావడంతో తాగునీటి ఇబ్బందులు తీరాయి. ప్రస్తుత అవసరాలే కాకుండా రానున్న 40 ఏండ్ల భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా మౌలిక వసతులు ఉండాలన్నది ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచన. మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ మార్గదర్శకంలో, ఎండీ దానకిశోర్ అధ్వర్యంలో వాటర్‌బోర్డు ఈ తొమ్మిదేండ్లలో కీలక ఘట్టాలకు నాంది పలికింది. జీహెచ్ఎంసీ ఎన్నికల సందర్భంగా సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు? నగరవాసులకు నెలకు 20 వేల లీటర్ల వరకు తాగునీటిని ఉచితంగా అందిస్తున్నది. ఇప్పటికే ఓఆర్ఆర్ ప్రాజెక్టు ఫేజ్-1పనులుపూర్తిచేయగా, రూ.1200 కోట్లతో ఓఆర్ఆర్ ప్రాజెక్టు ఫేజ్-2 ద్వారా పనులు వేగవంతం చేసింది. దేవలపమంట ప్రాజెక్టు కింద హైదరాబాదులో చేపట్టిన ఫ్లై ఓవర్లు వరుసగా అందుబాటులోకి వస్తున్నాయి. గ్రేటర్ హైదరాబాద్‌లో ఫ్లై ఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణంలో ఎస్ఆర్‌డీపీ కీలకపాత్ర పోషిస్తున్నది. జీహెచ్ఎంసీ ఎస్ఆర్‌డీపీ కింద రూ.333.55 కోట్లతో నిర్మించిన షేక్‌పేట్ ఫ్లై ఓవర్ అతిపెద్ది. ఎస్ఆర్‌డీపీలో భాగంగా ఇప్పటివరకు రూ.3248 కోట్లతో 35 ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు పూర్తయ్యాయి. మరో 13 నిర్మాణంలో ఉన్నాయి. రోడ్ల విస్తరణతో పాటు ఎల్బీనగర్,మాదాపూర్, గచ్చిబౌలి, కూకట్‌పల్లి లాంటి రద్దీ ప్రాంతాల్లో అకాశ మార్గాల నిర్మాణాలు చేపట్టడంతో ట్రాఫిక్ సమస్య కు పరిష్కారం దొరికొంది. వాహనదారులతోపాటు పాదచారుల కోసం ప్రభుత్వం.. ట్రాఫిక్ అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి 40 ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మిస్తున్నది. రైల్వే క్రాసింగ్‌ల వద్ద ఏండ్లుగా కష్టాలను ఎదుర్కొంటున్న ప్రజల వెతలను తీర్చేలా చర్యలు చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం ఐటీ రంగాన్ని ప్రైవేట్ సిటీకే పరిమితం చేయకుండా.. నగరం నలువైపులా విస్తరింపజేస్తున్నది. అభివృద్ధికి దూరంగా ఉన్న ఓల్డ్‌సిటీలోనూ పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి పూర్తిచేసింది. శతాబ్దాలుగా గంగా జమునా తెహజీబ్ సుసంపన్న సంస్కృతికి క్షేత్రంగా ఉన్న నగరం ఆ వారసత్వాన్ని పదిలంగా కాపాడుకుంటూ అంతర్జాతీయ నగరంగా అడుగులు వేస్తున్నది. జీహెచ్ఎంసీ రోడ్లు, భవనాల వంటి కొత్త ప్రాజెక్టులపైనే రూ.7,644.55 కోట్లు వెచ్చించింది. కొత్త రాష్ట్రం ఏర్పాటుతో జీహెచ్ఎంసీ దేశంలోనే మొదటిసారి ఈ-ఆఫీస్ విధానానికి శ్రీకా రం చుట్టింది. పౌరుల జీవన ప్రమాణాలను పెంచడమే లక్ష్యంగా చెట్ల పెంపకం, థీమ్ పార్కుల అభివృద్ధి, కొత్తగా పార్కుల అభివృద్ధి, కాలనీల్లో వీడీసీసీ రోడ్లు, శ్మశానవాటికల్లో ఆహ్లాదకర వాతావరణం వంటి ఇతరత్రా పనులను జీహెచ్ఎంసీ చేపట్టింది. చేపల మార్కెట్లు, మున్సిపల్ మార్కెట్లు, ఇంతు వధశాల లు, దారిత్రాత్మక కట్టడాల పునరుద్ధరణ, చార్మినార్ పాదచారుల ప్రాజెక్టు (సీపీపీ)లో భాగంగా చుట్టూ ఉన్న రోడ్ల అధునీకరణ, వీధి కుక్కుల సమస్య పరిష్కారానికి జంతు సంరక్షణ కేంద్రాల నిర్మాణం, బస్తీల కోసం అదర్శ మార్కెట్లను జీహెచ్ఎంసీ చేపట్టింది. ప్రతి పట్టణంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు, మిషన్ భగీరథ, వైకుంఠధామాల నిర్మాణం, గ్రీన్‌బడ్జెట్ అమలుచేయడం, అధునాతన ధోబీ ఘాట్లు ఏర్పాటు, దంపీయార్డుల ఐయోనైజింగ్, మానవ వ్యర్థాల శుద్ధి వంటి కీలకమైన అంశాల్లో సమగ్రమైన అభివృద్ధి జరిగేలా పట్టణాభివృద్ధి శాఖ కృషిచేస్తున్నది. రాష్ట్రంలో 144 పురపాలక పట్టణాలుంటే అందులో 42 ఓడీఎఫ్ ప్లస్ హోదా సాధించడం అద్భుతమైన విషయం. సఫాయి కర్మదారి, స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు తెలంగాణకు ఏటా వస్తున్నాయి. సఫాయి మిత్ర సురక్ష చాలెంజ్ విభాగంలో దక్షిణ భారతదేశంలో మొట్టమొదటిసారిగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ద్వితీయ బహుమతితో నాలుగు కోట్ల ప్రైజ్ మనీ గెలుపొందింది. పట్టణాభివృద్ధిలో భాగంగా నేడు 150 వార్డుల్లో కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నది.

టీడీపీకి కేశినేని శ్వేత రాజీనామా

విజయవాడ,యదార్థవాది: తెలుగుదేశం పార్టీకి విజయవాడ ఎంపీ కేశినేని నాని కుమార్తె, కార్పొరేటర్ కేశినేని శ్వేత గుడ్‌బై చెప్పారు. గౌరవం లేని చోట ఉండలేమంటూ తీవ్ర విమర్శలు చేశారు. ముందుగా కార్పొరేటర్ పదవికి రాజీనామా చేసిన అమె తర్వాత టీడీపీ ప్రాథమిక సభ్యత్వానికి రిజైన్ చేశారు.గత వారం రోజులుగా విజయవాడ టీడీపీలో రాజకీయాలు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. విజయవాడ ఎంపీ కేశినేని నాని ఎపిసోడ్ తెలుగు రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారింది. అయనకు టికెట్ ఇవ్వడం లేదని తేల్చిన అధిష్ఠానం నియోజకవర్గ రాజకీయాల్లో ఎక్కువ జోక్యం చేసుకోవద్దని సూచించింది. దీంతో అయన పార్టీకి, ఎంపీ పదవికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నారు. లోక్‌సభ స్పీకర్ అపాయింట్‌మెంట్ దొరికితే ఢిల్లీ వెళ్లి తన రాజీనామా లెటర్ ఇవ్వనున్నారు. కేశినేని నాని బాటలోనే కుమార్తె శ్వేత కూడా నడుస్తున్నారు. అమె తన కార్పొరేటర్ పదవికి ఈ ఉదయం రాజీనామా చేశారు. మేయర్ భాగ్యలక్ష్మికి తన రిజైన్ లెటర్ అందజేశారు. అక్కడ అమెదం పొందిన తర్వాత టీడీపీ ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామా చేశారు. రాజీనామా చేసిన తర్వాత మీడియాతో మాట్లాడిన శ్వేత టీడీపీపై తీవ్ర విమర్శలు చేశారు.గత కొంతకాలంగా టీడీపీలో చాలా అవమానాలు ఎదుర్కొంటున్నామని అన్నారు. విజయవాడ పడకొండో డివిజన్ కార్పొరేటర్‌గా తాను రాజీనామా చేశానని.. అదే టైంలో టీడీపీకి కూడా రిజైన్ చేసినట్టు తెలిపారు. తాము ఎప్పుడూ టీడీపీని వదిలి వెళ్లాలని అనుకోలేదని అయితే పార్టీ మాత్రం తమను వదులుకోవడానికి సిద్ధమైందన్నారు. అందుకే తాము పార్టీని వీడాలనే నిర్ణయానికి వచ్చినట్టు తెలిపారు. పార్టీకి తమ అవసరం లేనప్పుడు అవమానాలు పడుతూ అక్కడ ఉండలేమన్నారు శ్వేత. కేశినేని నాని అనుచరులు అభిమానులతో సమావేశమై భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తారని అదే బాటలో తాను కూడా నడుస్తా అన్నారు శ్వేత. చాలా కాలంగ టీడీపీలో చాలా మంది నేతలు తమకు వ్యతిరేకంగా పని చేస్తూ వచ్చారని ఇవేవీ అధిష్ఠానానికి తెలియదం లేదని ప్రమలో ఉన్నామన్నారు శ్వేత. మున్సిపల్ ఎన్నికల టైంలో కూడా తమ ఓటమికి పార్టీ లీడర్లే పని చేశారని ఆరోపించారు. తమతో పార్టీ నుంచి బయటకు వచ్చే వాళ్లకు కల్చితంగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు శ్వేత. ఈ ఉదయం శ్వేత ముందుగా కార్పొరేటర్ పదవికి తర్వాత టీడీపీకి రాజీనామా చేస్తారంటూ ట్వటర్ వేదికగా విజయవాడ ఎంపీ కేశినేని నాని తెలియజేశారు.

రఘువీరా...కనవేమిరా...

అనంతపురం, యదార్థవాది: ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో అన్ని పార్టీలా తమ అభ్యర్థులను సిద్ధం చేస్తున్నాయి. ప్రధానంగా టీడీపీ, వైసీపీ, జనసేన పార్టీలు అభ్యర్థుల ఎంపికలో తలమునకలై ఉన్నాయి. ఈసారి అధికారంలోకి రావడమే లక్ష్యంగా టీడీపీ కూటమి ప్రయత్నిస్తుండగా, వైసీపీ మరోసారి పవర్‌లోకి వచ్చేందుకు ఎదాపెదా అభ్యర్థులను మార్చేస్తుంది. అయితే కొన్ని చోట్ల కాంగ్రెస్ కూడా ఈసారి పట్టుబిగించేందుకు సిద్ధమవుతుంది. అందులో కల్యాణ దుర్గం నియోజక వర్గం ఒకటి. ఈసారి మరలా కాంగ్రెస్ నుంచి రఘువీ రారెడ్డి పోటీ చేస్తారన్న ప్రచారం ఊపందుకుంది. అయితే రఘువీరారెడ్డి పోటీ చేస్తే ఎవరికి లాభం? ఎవరికి నష్టం అన్న చర్చ జరుగుతుంది. కల్యాణదుర్గం నియోజకవర్గంలో నేతలు ఎక్కువే. అలాగే పార్టీలో అసంతృప్తులూ మామూలుగా ఉండవు. అది వైసీపీలో కావచ్చు ప్రతిపక్ష టీడీపీలో కావచ్చు. రెండు పార్టీల్లో గ్రూపుల గోలకు కొరత లేదు. టిక్కెట్ల కోసం ప్రయత్నించేవాళ్లు ఎక్కువ మంది ఉన్నట్లే.. ఒకరికి టిక్కెట్ దక్కితే మరొకరు సహకరించకోని పరిస్థితి కూడా ఈ నియోజకవర్గంలోనే చూస్తాం. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని కల్యాణదుర్గం నియోజకవర్గం లో ప్రస్తుతం మంత్రి ఉషశ్రీ చరణ్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే ఈసారి అమెకు టిక్కెట్ ఇవ్వడోమని అధినాయకత్వం తెలిపింది. ఉ

పశ్రీ చరణ్ ను పెనుకొండకు పంపాలని డిసైడ్ అయింది. దీంతో కల్యాణదుర్గం నుంచి శంకరనారాయణను పోటీకి దింపే అవకాశాలున్నా యి.మరోవైపు తెలుగుదేశం పార్టీలోనూ కల్యాణదుర్గం నియోజకవర్గంలో గ్రూపులున్నాయి. మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరితో టీడీపీ ఇన్‌ఛార్జి ఉమామహేశ్వరనాయుడుల మధ్య విభేదాలున్నాయి. ఇద్దరూ మరోసారి సీట్ల కోసం ప్రయత్నిస్తున్నారు. అయితే ఎవరికి సీటు ఇస్తారన్న దానిపై ఇంత వరకూ ఖ్వారీలే రాలేదు. ఒకరికి సీటు ఇస్తే మరొకరు సహకరించకునే పరిస్థితి సైకిల్ పార్టీలో లేదు. అనేక సార్లు రెండు గ్రూపులు కొట్టుకున్నాయి. ఈ నియోజకవర్గం టీడీపీకి పెద్ద తలనొప్పిగా మారింది. టీడీపీకి బలమైన నియోజకవర్గమిది. టీడీపీ అవిర్భవించాక ఐదు సార్లు విజయం సాధించింది. 2014లో ఇక్కడ టీడీపీ గెలిచినా.. 2019 ఎన్నికల్లో ఓటమి పాలయింది. అందుకోసమే ఈసారి ఇక్కడి నుంచి ఎవరు పోటీ చేస్తారన్న దానిపై ఇంకా పార్టీ అధినేత నిర్ణయం తీసుకోలేదు.ఈ పరిస్థితుల్లో కల్యాణదుర్గం నుంచి కాంగ్రెస్ మాజీ పీ?సీసీ టీఫ్ రఘువీరారెడ్డి పోటీ చేస్తారన్న ప్రచారం జరుగుతుంది. ఆయన కాంగ్రెస్ నుంచి 2009లో గెలుపొందారు. అప్పుడు మంత్రిగా పనిచేసిన రఘువీరారెడ్డి చేసిన అభివృద్ధి పనులు తిరిగి ఆయనను గెలిపిస్తాయన్న నమ్మకంతో ఆ పార్టీ ఉంది. దీంతో పాటు రఘువీరారెడ్డి గత కొంతకాలంగా తన సొంత గ్రామంలోనే ఉ ంటూ అనేక సేవా కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. నీలకంఠాపురంలో ఆలయాలను నిర్మించడమే కాకుండా అక్కడే నివాసం ఏర్పరుచుకుని సొదాసీదా జీవితం గడుపుతుండటం ఆయనకు ప్లస్ అవుతుందని చెబుతున్నారు. టీసీ కావడంతో అదనపు అర్హాలేజీ అవుతుంది. దీంతో రఘువీరారెడ్డి పోటీ చేస్తే టీడీపీకి లాభమా? లేదా వైసీపీకి లాభమా? అన్న చర్చ మొదలయింది. మరోసారి రఘువీరారెడ్డి కల్యాణదుర్గం నుంచి పోటీ చేయడం ఖాయమని చెబుతుండటంతో ఈ సీటు రాష్ట్రంలోనే హాట్ సీటుగా మారనుంది.

కొడంగల్ ఏరియా డెవల్ప్ మెంట్ కార్యాలయం ప్రారంభం

మహబూబ్ నగర్ యదార్థవాది: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ లో కొడంగల్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (ఐంఐం) కార్యాలయం ప్రారంభమైంది. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ప్రత్యేక కార్యాలయంగా ఏర్పాటు చేసి ప్రత్యేక అధికారిగా నియమితులైన వెంకటరెడ్డి కార్యాలయంలో పూజలు నిర్వహించారు... అనంతరం అధికారులు ప్రజాప్రతినిధులు ఆయనకు అభినందనలు తెలిపారు.... ప్రభుత్వం ఏర్పాటయిన నెల రోజుల్లోనే ప్రత్యేక అభివృద్ధి కోసం నియోజకవర్గం పై దృష్టి పెట్టినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజలు స్థానికులు అందరూ అభినందనలు తెలిపారు.

నుంచి లోక్‌సభకు పోటీచేయొచ్చనేది బీజేపీలో జరుగుతున్న ప్రచారం. ఇప్పటికే, కాశీ ఎంపీగా ఉన్నారు. కాశీ-రామేశ్వరం మధ్య ఎలాంటి బీజేపీ అంటే ఉత్తరాది పార్టీ అనే ముద్ర పడిపోయింది. మొన్నటి ఐదు రాష్ట్రాల ఎన్నికల్లోనూ అదే తేలింది. అందుకే, దక్షిణాది నుంచి పోటీ చేయాలనే ప్రతిపాదనకు ఆర్ఎస్ఎస్ కూడా అంగీకరించినట్టు చెబుతున్నారు. అందుకు తమిళనాడునే ఎంచుకునే అవకాశం కనిపిస్తోంది. పార్లమెంట్ కొత్త భవనంలో ప్రధాని మోదీ ఓ రాజదండాన్ని పట్టుకొచ్చి పెట్టారు. అది చోళరాజ వంశీయుల చరిత్రకు అద్దం పట్టే రాజదండం. వారణాసిలో తమిళ-కాశీ సంఘం ఉత్సవాలు జరిగాయి. మామూలుగా కాదు.. నెల రోజులపాటు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని. వారణాసి.. ప్రస్తుతం ప్రధాని మోదీ నియోజకవర్గం. మొన్నామధ్య తమిళనాడులో పర్యటించిన హోంమంత్రి అమిత్ షా.. ఓ కీలక వ్యాఖ్య చేశారు. ఏదో ఒక రోజు భారత ప్రధానిగా తమిళుడిని చూడాలని ఉందని కామెంట్ చేశారు. ఇవన్నీ ఏం చెబుతున్నాయి? ఏ సిగ్నల్స్ పంపుతున్నాయి? వీటన్నింటిని డీకోడ్ చేస్తే తేలేది ఒక్కేట. ఈసారి దక్షిణాది నుంచి ప్రధాని మోదీ పోటీ చేయాలనుకుంటున్నారని. దక్షిణాదిపై, అందులోనూ తమిళనాడుపై ప్రధాని మోదీ ఫోకస్ ఇప్పటిది కాదు.. కొన్నాళ్ల నుంచే ఉందని ఈ చర్యలన్నీ చెబుతున్నాయి. అంటే, చాలా ప్లాన్డ్‌గా తమిళనాడుకు సందింధించిన వ్యవహారాలు చేస్తూ వస్తోంది బీజేపీ. ఈమధ్య తమిళనాడుకు ఎక్కువగా వస్తున్న ప్రధాని.. వీలైనప్పుడల్లా తమిళంలో మాట్లాడే ప్రయత్నం చేస్తున్నారు. పైగా తమిళ ప్రధాని అనే అమిత్‌షా మాటలకు మరో అర్థాన్ని వెతుకుతున్నారు. మోదీ ఈసారి తమిళనాడు నుంచి పోటీ చేయబోతున్నారని, అక్కడ ఎంపీగా గెలిస్తే తమిళనాడు ఎంపీనే పీఎం అయినట్టు, తమిళుడే ప్రధాని అయ్యారనే బాండింగ్ ఉంటుందో అందరికీ తెలుసు. అందుకే, ఈ నియోజకవర్గం ఎంచుకోబోతున్నారని చెబుతున్నారు. పైగా రామేశ్వరం నుంచి పోటీ చేస్తే బీజేపీకి మంచి జోష్ వస్తుంది. కాశీ-రామేశ్వరం, రామ్ముడి సెంటిమెంట్ బాగా పనిచేస్తుంది. పైగా దక్షిణాదిన ఈ ప్రభావం చాలా ఎక్కువగా కనిపిస్తుందంటున్నారు. అయితే, రామనాథపురంలో ముస్లింలు ఎక్కువగా ఉంటారు. బీజేపీ అంతర్గతంగా చేసిన ఓ సర్వేలో.. రామనాథపురంలో బీజేపీకి అశించిన స్థాయిలో ఐలం లేదని తేలింది. మరీ ముఖ్యంగా బూత్ లెవెల్ నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీకి లీడర్‌షిప్ లేకపోవడం అతిపెద్ద సమస్యగా చెబుతున్నారు. పైగా రామనాథపురం నుంచి ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీకి చెందిన నేత ఎంఎంగా ఉన్నారు. ఈ పార్టీకి డీఎంకే సపోర్ట్ చేస్తోంది. సో, రామనాథపురం అంత ఈజీ కాదన్న ప్రచారం జరుగుతోంది. రామేశ్వరం కాకపోయినా.. తమిళనాడులోనే మోదీకి మరో రెండు ఆప్షన్స్ ఉన్నాయి. ఒకటి కన్యాకుమారి, మరొకటి కోయంబత్తూర్. ఆఖరీ.. కన్యాకుమారి ఎంపీ పొన్ రాధాకృష్ణన్, కోయంబత్తూర్ ఎంపీ సీపీ రాధాకృష్ణన్ బీజేపీ నుంచి గెలిచిన ఎంపీలే. 2019 ఎన్నికల్లో ఈ రెండు స్థానాలను గెలిచింది బీజేపీ. దీంతో ఈ రెండిట్లో ఏదో ఒక స్థానం నుంచి పోటీ చేస్తే.. కచ్చితంగా గెలుస్తారనే రిపోర్ట్స్ అందాయి. దక్షిణాది అంటే తమిళనాడు ఒక్కటే కాదు.. మొత్తం ఐదు రాష్ట్రాలు. తెలుగు రాష్ట్రాలతో పాటు కర్నాటక, కేరళ కూడా ఉన్నాయి. తెలంగాణలో మోదీ పోటీ చేస్తే.. గెలవగలిగే స్థానాలు చాలానే ఉన్నాయి. ముఖ్యంగా మల్కాజిగిరి, మహబూబ్‌నగర్ లాంటి స్థానాలున్నాయి. అయితే, ఈ లిస్టులో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి నియోజకవర్గం సికింద్రాబాద్ కూడా కర్నాటకలో గెలుపు సాధ్యమైనంత తేలిగ్గా కేరళలో ఉందనని చెబుతున్నారు. అందుకే, కేరళను ఇప్పుడప్పుడే టచ్ చేయకపోవచ్చుంటున్నారు. ప్రధాని మోదీ దక్షిణాది నుంచి పోటీ ఎందుకు? సింపుల్.. వచ్చే ఎన్నికల్లో 400 ప్లస్ సీట్లు సాధించాలనుకుంటోంది బీజేపీ. ఇది సాధ్యం కావాలంటే దక్షిణాదిన ఎక్కువ సీట్లు గెలవాల్సిందే. పైగా సౌత్‌లో బీజేపీ చాలా బలహీనంగా కనిపిస్తోంది. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంతీయ పార్టీలదే బలం. కర్నాటకలో కాంగ్రెస్, కేరళలో లెఫ్ట్ బలంగా ఉన్నాయి. తెలంగాణలో ప్రస్తుతం కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు బలం ఎక్కువే. అంటే.. ఐదు రాష్ట్రాల్లో ఏ ఒక్క స్టేట్‌లోనూ పట్టు చిక్కుదల లేదు బీజేపీకి. అందుకే, ఈసారి దక్షిణాది నుంచే కనీసం వంద సీట్లు గెలవాలనే ప్లాన్‌లో ఉంది. ఒకవేళ, ఉత్తరాదిన సీట్లు తగ్గినా.. వాటిని సౌత్ స్టేట్స్ నుంచి కవర్ చేసుకోవచ్చనేది మరో ప్లాన్. 2019 ఎన్నికల్లో బీజేపీ గెలిచిన 303 సీట్లలో.. దక్షిణాది నుంచి ఉన్నవి కేవలం 29 సీట్లు మాత్రమే. కర్నాటక తప్ప ఇతర దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీకి అశించిన ఫలితాలు రాలేదు. పైగా బీజేపీకి మిత్రులు దూరం అవుతున్నారు. ఎన్డీయే కూటమి నుంచి అన్నాడీఎంకే వెళ్లిపోయింది. అందుకే, తెలంగాణ, కేరళ, లేదా తమిళనాడులో పోటీకి ప్రయత్నిస్తున్నారు ప్రధాని మోదీ. బీజేపీ బింపుల్ పాలిటిక్స్ కూడా ఇందులో భాగమేనంటున్నారు. అయోధ్య రామాలయంతో ఓ ఇమేజ్ బిల్డప్ చేయాలనుకుంటున్నారు. పైగా రామేశ్వరానికి రాముడికి ఉన్న బంధం యుగాల నాటిది. దాన్నే ఓట్లుగా మలుచుకోవాలనుకుంటోంది బీజేపీ. అటు కేరళలో శబరిమల భక్తులకు సౌకర్యాలు కల్పించకపోవడాన్ని కూడా బీజేపీనే హైలెట్ చేస్తోంది సౌత్‌లో నేరుగా ప్రధాని మోదీ పోటీ చేస్తే.. ఈ ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుందంటున్నారు రాజకీయ విశ్లేషకులు. ఏమాత్రం ఓటింగ్ శాతం లేని తమిళనాడు లాంటి రాష్ట్రాల నుంచి పోటీ చేస్తే.. మొత్తం దక్షిణాదిలోనే బీజేపీకి ఊపు తీసుకురావచ్చన్నది ప్లాన్. మరి ఈ ప్రణాళిక ఎంత పరకు పరోక్షో అవుతుందో చూడాలి.

మొదటిసారి సర్వసభ్య సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే..

పెద్దపల్లి యదార్థవాది:సుల్తానాబాద్ మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న పెద్దపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ని సర్పంచ్ల సంఘం అధ్యర్యంలో గజమాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ సుల్తానాబాద్ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ప్రతి మూడు నెలల కోసారి నిర్వహించే సర్వసభ్య సమావేశానికి సుల్తానాబాద్ మండలాలోని గ్రామ పంచాయతీల సర్పంచులు ఎంపీటీసీలు వారి వారి గ్రామాల్లో ఉన్న సమస్యలను మా దృష్టికి తీసుకువచ్చారు. త్వరితగతిన సమస్యలను అధికారులు తీర్చాలని లేనిపక్షంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని పెద్దపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అన్నారు. మండలంలోని గ్రామాల అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఉంటాయని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో , జడ్పీటీసీ స్వరూప ప్రకాష్ రావు , తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీపీ బాలాజీ రావు, ఎంపీడీవో శశికళ, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులు,పలు శాఖల అధికారులు సర్పంచ్, ఎంపీటీసీ లు తదితరులు పాల్గొన్నారు.

సీహెస్సీ కళాశాల వార్షికోత్సవ సంబురాలు

రాజన్న సిరిసిల్ల యదార్థవాది: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని స్థానిక సిరిసిల్ల ఫంక్షన్ హాల్ లో జరిగినటువంటి శ్రీ సహస్ర జూనియర్ కళాశాల యొక్క వార్షికోత్సవ సమావేశం సహస్ర ప్రగ్నాన్ 2024 సోమవారం రోజు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలు గా సిరిసిల్ల పట్టణ సిఐ.ఉపేందర్, సిరిసిల్ల నూలు వ్యాపార సంఘం అధ్యక్షులు పిస్క మధు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన క్లాసికల్ డ్యాన్స్ మనిషి ప్రతుకు విలువ పై చేసిన కాన్సెప్ట్ సాంగ్స్ చూపరులను అకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐ మాట్లాడుతూ.. విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలకు తగ్గట్టుగా చదువుతూ వారికి కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సిద్దిరాల శ్రీనివాస్, డైరెక్టర్లు పెందెం పవన్ కుమార్, నరేష్ కుమార్, కుమారస్వామి, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

బద్వేల్ లో వైకాపా బస్సు యాత్ర సూపర్ సక్సెస్

బస్సు యాత్రలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి మాజీ ఎంపీ రేణుక వైకాపా ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి రమేష్ యాదవ్ బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలు వైకాపా నాయకులు కార్యకర్తలు

బద్వేలు యదార్థవాది: బద్వేల్ లో సోమవారం సాయంత్రం నిర్వహించిన వైకాపా బస్సు యాత్ర సూపర్ సక్సెస్ అయింది బస్సు యాత్రలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి బద్వేలు మాజీ ఎమ్మెల్యే వైకాపా ఎమ్మెల్సీలు గోవింద్ రెడ్డి రమేష్ యాదవ్ మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుకమ్మ బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా భారీ ఎత్తున ప్రజలు వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ముందుగా పట్టణంలోని ఎన్టీవో కాలనీ నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు అనంతరం పోరుమామిళ్ల రోడ్డులో భారీ బహిరంగ సభ జరిగింది సభలో ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి తెలుగుదేశం పార్టీపై పలు విమర్శలు అరోపణలు చేశారు సీఎం రమేష్ టీటెక్ రవి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై పలు అరోపణలు చేశారు ప్రధానంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నరనరాల్లోనూ తెలుగుదేశం పార్టీ రక్తం ఉందని తెలిపారు పేరుకే రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అని అయినా పూర్తిగా తెలుగుదేశం పార్టీకి దాసుడని అరోపించారు అలాగే సీఎం రమేష్ కూడా తెలుగుదేశం పార్టీ భక్తులని అరోపించారు యుగ పురుషుడు దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పై ఇప్పటి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్రిమినల్ కేసులు పెట్టినట్లు ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి అరోపించారు ఈటీవీ టీవీ5 ఏబీఎన్ అంధ్రజ్యోతి పై అయన పలు అరోపణలు చేశారు ఈనాడు అంధ్రజ్యోతి టీవీ5 చంద్రబాబు నాయుడుకు అమ్ముడుపోయారని అరోపించారు ఈనాడు అధిపతి రామోజీరావు హైదరాబాదులో 26 వేల ఎకరాలు అక్రమించి స్టూడియో నిర్మించుకున్నారని స్టూడియో నిర్మాణానికి అవినీతి సొమ్ము అని ఆయన అరోపించారు తెలుగుదేశం పార్టీకి ఈనాడు అంధ్రజ్యోతి ఏబీఎన్ టీవీ5 ఎమ్మడో అమ్ముడుపోయినట్లు ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి బహిరంగంగా అరోపించారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాలకు న్యాయం చేస్తుంటే వీరు సహించలేకపోతున్నారని అరోపించారు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్యాకేజి స్టార్ అని అయన దుయ్యబట్టారు కాపులకు చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ఏ రోజైనా మంచి చేశారా వారి బాధలు పట్టించుకున్నారని ప్రశ్నించారు రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలుగా అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరుగుతుంటే చంద్రబాబు పవన్ కళ్యాణ్ సహించలేక పోతున్నారని అరోపించారు అధికారం కోసం చంద్రబాబు నాయుడు ఏ పార్టీతోనైనా పొత్తు పెట్టుకుంటారని నారాయణస్వామి అన్నారు కాంగ్రెస్ టిడిపి పార్టీలను ఎప్పుడు కూడా నమ్మవద్దని అయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు రాష్ట్రంలో మరోసారి వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని తెలిపారు చివరికి నవరత్నాలు పథకాల ద్వారా ప్రజలకు సక్రమంగా అందుతుంటే చంద్రబాబు పవన్ కళ్యాణ్ సహించలేక పోతున్నారని అయన దుయపట్టారు సామాజిక న్యాయం ఒక్క వైఎస్ జగన్మోహన్ రెడ్డి వల్లనే సాధ్యమవుతుందని అది ఇప్పటికే అయన నిరూపించారని ఉప ముఖ్యమంత్రి అన్నారు పేదలు ఎప్పటికీ పేదలుగా ఉండాలని చంద్రబాబు పవన్ కళ్యాణ్ కోరుకుంటున్నారని బడుగు బలహీన వర్గాలు పెద్ద చదువులు చదవకూడదని వారికి ఎలాంటి ప్రభుత్వ సహాయం అందకూడదని చంద్రబాబు పవన్ కళ్యాణ్ ప్రధాన ఉద్దేశమని అయన అన్నారు జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఎన్సీ టీసీ మైనార్టీ ఎస్టి కులాలు చెందిన విద్యార్థులు చదువులు చదువుకున్నట్లు తెలిపారు రాబోయే రోజుల్లో వారు ఎంతో విద్యావంతులు అవుతారని పేర్కొన్నారు మాల మాదిగల మధ్య చిచ్చుపెట్టి చంద్రబాబు లబ్ధి పొందాలని చూస్తున్నారని అరోపించారు సామాజిక న్యాయం ఒక్క జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యం అవుతున్నట్లు తెలిపారు సమావేశంలో ఎమ్మెల్సీలు గోవింద్ రెడ్డి రమేష్ యాదవ్ జిల్లా వైకాపా అధ్యక్షుడు సురేష్ బాబు ఎమ్మెల్సీ ఇషాక్ భాష బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ సుధా కూడా చైర్మన్ సింగ సాని గురు మోహన్ మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి వైస్ చైర్మన్లు సాయి కృష్ణ గోపాలస్వామి గిద్దలూరు పరిశీలకుడు వైకాపా నేత బంగారు సీనయ్య వైకాపా మున్సిపల్ కౌన్సిలర్లు పెద్ద ఎత్తున వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

బుగ్గారం సర్పంచ్, పాలక వర్గాన్ని సస్పెండ్ చేయండి..

నిధుల దుర్వినియోగానికి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోండి

నిర్లక్ష్యంగా వ్యవహరించి, విధులను, అధికారాలను దుర్వినియోగం చేసిన ఉన్నతాధికారుల భరతం పట్టండి

జిల్లా కలెక్టర్ కు విర్యాదు

జగిత్యాలయదార్థవాది:జగిత్యాల జిల్లా బుగ్గారం జి.పి.లో నిధుల దుర్వినియోగానికి పాల్పద్డ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, పాలక వర్గాన్ని తక్షణమే సస్పెండ్ చేయాలని తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షులు చక్కగంగారెడ్డి, విదిసి కోర్ కమిటి కో చైర్మన్ పెద్దనవేని రాగన్న ల సోమవారంజగిత్యాల జిల్లా కలెక్టర్ కు విర్యాదు చేశారు. గ్రామ పంచాయతీలో భారీగా నిధులు దుర్వినియోగం జరిగాయన్నారు. పలు సార్లు విచారణ జరిపిన అధికారులు 11 చలాన్ ల ద్వారా రూ.4,58,924 -00 లు రికవరీ కూడా చేశారని వారు విర్యాదు లో సూచించారు. నిధుల దుర్వినియోగానికి సహకరించి తప్పుడు, దొంగ తీర్మానాలు చేసిన వార్డు సభ్యులను, పంచాయతీ కార్యదర్శిని, బాధ్యులైన సంబంధిత అధికారులను కూడా వెంటనే సస్పెండ్ చేసి జిలాంలైన ఘటనలు మరెక్కడా జరుగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వారు జిల్లా కలెక్టర్ ను కోరారు. అధారాలు లభించినా వృత్తి ధర్మాన్ని మరలి, అత్యంత విలువైన విధులను, వారి అధికారాలను కూడా దుర్వినియోగం చేసి తప్పుడు నివేదికలు అందజేసిన అధికారులపై, ఉన్నతాధికారులపై, ఇతర బాధ్యులపై చట్టపరమైన, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని చుక్క గంగారెడ్డి, పెద్దనవేని రాగన్న ల జిల్లా కలెక్టర్ ను కోరారు. సంబంధిత అధికారులు అవినీతికి పాల్పడే ఇలా నిర్లక్ష్యం చేస్తున్నట్లు మాకు అనుమానంగా ఉండని వారు అరోపించారు. దుర్వినియోగం అయిన మొత్తం సొమ్ము తగు వడ్డీతో సహా రికవరీ చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.గత నాలుగేళ్లుగా ఈ న్యాయ పోరాటం నిర్విరామంగా కొనసాగుతూనే ఉంది. జి.పి.లో రికార్డులు కూడా మాయం అయ్యాయని విచారణ అధికారులకు రికార్డులు అందజేయ లేదని, షోకాజ్ నోటీసులు కూడా థే ఖాతర్ చేసి ఎలాంటి సంజాయిషీ ఇవ్వలేదని ఈ నెల 2న గత పంచాయతీ కార్యదర్శి మహబూబ్ పాషా ను ఒక్కరిని మాత్రమే సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కాలం సర్పంచ్ ల హయాంలో యాపత్ తెలంగాణ రాష్ట్రంలోనే జి.పి.లో ఇంత భారీ మొత్తం నిధుల దుర్వినియోగం బయట పడడం, బాధ్యులు నాలుగేండ్లు గా సస్పెండ్ కాకుండా ఉండడం శోషణీయం. ఈ ఘటన అధికారుల, జిల్లా ఉన్నతాధికారుల ప్రవర్తనా, వారి పని తీరు పలు విమర్శలకు, పలు అనుమానాలకు కూడా తావిస్తోంది అనదంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. మరో 23 రోజుల్లో సర్పంచ్ ల పదవీ కాలం కూడా ముగియనుంది. ఇప్పటికైనా జగిత్యాల జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు స్పందించి సరైన చర్యలు తీసుకుంటారో.... లేదో... కాస్త వేచి చూడాల్సిందేనని యాపత్ ప్రజాస్వీకం ముక్కున వేలేసుకొని ఎదిరి చూస్తున్నారు.

స్వీటీ అనుష్క సినిమాల మీద ఆసక్తి చూపించడం లేదు. అందరు అనుకున్నట్టుగా అమె ఫిజిక్ వల్ల అనుష్క సినిమాలకు దూరమైందని అంటున్నా అదో రీజన్ మాత్రమే కానీ తనను మెప్పించే కథలు రావడం లేదనే సినిమాలు చేయట్లేదని కొందరు అంటున్నారు. నిశ్శబ్దం తర్వాత చాలా గ్యాప్ ఇచ్చిన అనుష్క లాస్ట్ ఇయర్ మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా లో అనుష్క తన ఫ్యాన్స్ ని సర్ ప్రైజ్ చేసినా సరే సినిమా హిట్ కి ప్రధాన కారణం మాత్రం నవీన్ పొలిశెట్టి అని చెప్పొచ్చు. ప్రస్తుతం అనుష్క మెగాస్టార్ చిరంజీవి 156 వ సినిమాలో చిరు సినిమాలో హీరోయిన్ పాత్రకు కూడా మంచి వెయిట్ ఉండటం వల్లే అనుష్క ఒప్పుకుందని తెలుస్తున్నా వచ్చిన గోల్డెన్ ఛాన్స్ ని ఎందుకు వదులుకోవడం అనే ఆలోచనతో మొహమాటానికి అనుష్క ఈ సినిమా చేస్తుంది కానీ అమె కెరీర్ మీద అంత ఆసక్తిగా లేదన్నది ఇన్సైడ్ టాక్. అనుష్క పూర్తిగా సినిమాలకు దూరం అవుదామని అనుకున్నా మేకర్స్ మాత్రం అమెను సినిమాల్లో నటించాలని ప్రెజర్ చేస్తున్నారు. యువి క్రియేషన్స్ తో ఉన్న ఫ్రెండ్ షిప్ కొద్దీ అమ్మడు వారితో సినిమాలు చేస్తుంది కానీ మిగతా సినిమాలు చేయకూడదని ఫిక్స్ అయ్యిందట. మరోపక్క అనుష్క సినిమాలకు దూరమైంది కదా పెళ్లి ఎప్పుడు చేసుకుంటుంది అని ఎలాక్ చేస్తున్నారు. అందుకే సినిమాలు చేసినా చేయకపోయినా అనుష్క మీడియా ముందుకు రావట్లేదని తెలుస్తుంది. మెగా 156 తో తిరిగి ఫాం లోకి రావాలని చూస్తున్న అనుష్క ఆ సినిమా తర్వాత అయినా వరుస సినిమాలు చేస్తుందా లేదా అన్నది చూడాలి.

నా సామి రంగ.. అప్పుడు అన్న రూ.కోట్లు లాగేసిందా!

సంక్రాంతికి కింగ్ నాగార్జున సందడి మామూలుగా ఉండదు. గతంలో పెద్ద పండుగకు సోగ్గాడే చిన్ని నాయనా, బంగార్రాజు సినిమాలతో వచ్చి హిట్లు కొట్టిన కాటేవుడ్ మన్మధుడు.. ఈసారి నా సామిరంగా తో రాబోతున్నారు. ఇటీవేల ఈ సినిమా రిలీజ్ డేట్ ను ప్రకటించారు మేకర్స్. జనవరి 14వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నట్టు తెలిపారు. కమర్షియల్ కామెడీ అండ్ యాక్షన్ జోనర్ లో రాబోతున్న ఈ మూవీ నుంచి విడుదలైన పాటలు, పోస్టర్లు, గ్లింప్స్ ప్రేక్షకులను తెగ ఆకట్టుకున్నాయి. సినిమా రిలీజ్ డేట్ దగ్గర పడుతుండడం వల్ల మేకర్స్ ప్రమోషన్ స్పీడ్ ను పెంచారు. త్వరలోనే థియేట్రికల్ ట్రైలర్ ను విడుదల చేయనున్నారు. తాజాగా ఈ సినిమా నాన్ థియేట్రికల్ బిజినెస్ జరిగినట్టు వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా డిజిటల్ రైట్స్ ను హాట్ స్టార్ కు, శాటిలైట్ రైట్స్ ను మాటీవీకి, హిందీ డబ్బింగ్ హక్కులను థర్డ్ పార్టీకి అమ్మినట్లు వార్తలు వస్తున్నాయి. మొత్తం నాన్ థియేట్రికల్ రైట్స్ రూపంలో ఈ మూవీ రూ.32 కోట్ల వరకు రాబట్టినట్లు సమాచారం. అయితే ఈ చిత్రం కోసం నిర్మాత చిట్టూరి శ్రీను రూ.45 కోట్లకుపైగా ఖర్చు చేశారట. అంటే నాన్ థియేట్రికల్ రైట్స్ ద్వారా బిడ్డెట్ లో మూడు వంతులు వచ్చేసినట్లే. ఈ మూవీకి రూ.12కోట్లకు పైగా రెమ్యునరేషన్ తీసుకున్న నాగార్జున... తన అన్నపూర్ణ సంస్థ ద్వారానే డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. కొన్ని చోట్ల నాన్ రిట్నరదుల్ అడ్వాన్స్ ల మీద సినిమాను ఇస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీపై బజ్ బాగానే ఉంది. పక్కా పండుగ సినిమా అని అడియెన్స్ ఫిక్స్ అయ్యారు. ఈ సినిమాలో యంగ్ హీరోలు అల్లరి నరేశ్, రాజ్ తరుణ్ కీలక పాత్రల్లో సందడి చేయనున్నారు. ఈ మూవీతో కొరియోగ్రాఫర్ విజయ్ బిన్నీ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. పవన్ కుమార్ సమర్పణలో శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ అధినేత, ప్రముఖ నిర్మాత శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్నారు. నాగార్జున సరసన కన్నడ భామ అషికా రంగనాథ్ నటిస్తున్నారు. తెలుగు అమెకు రెండో చిత్రమిది. నందమూరి కల్యాణ్ రామ్ అమిగోస్ తో తెలుగు తెరకు అమె పరిచయం అయ్యారు.

'ఈగల్'.. అందరిదీ ఒక్కటే సలహా..?

మాస్ మహారాజా రవితేజ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ 'ఈగల్' ఈ సంక్రాంతికి రిలీజ్ కాబోతున్న విషయం తెలిసిందే. జనవరి 13న థియేటర్స్ లో సందడి చేయనున్న ఈ సినిమా గుంటూరు కారం, హనుమాన్, సైంధవ్, నా సామిరంగ.. వంటి సినిమాలతో పోటీ పడనుంది. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ కార్తీక్ ఘట్టమనేని ఈ సినిమాతో దర్శకుడిగా వెండితెరకు పరిచయం అవుతున్నారు. అనుపమ పరమేశ్వరన్, కావ్య తాపర్ హీరోయిన్స్ గా నటిస్తుండగా నవదీప్, అవసరాల శ్రీనివాస్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఇప్పటికే సినిమా నుంచి టీజర్, సాంగ్స్, ట్రైలర్ రిలీజ్ చేశారు. అయితే ఈ ప్రమోషనల్ కంటెంట్ అడియన్స్ లో కావలసినంత బజ్ ని క్రియేట్ చేయలేకపోయింది. మరోవైపు ఈ సినిమాకి బయ్యర్స్ దొరకకపోవడం, మంచి థియేట్రికల్ బిజినెస్ జరగకపోవడంతో సినిమా నిర్మాతలే సొంతంగా విడుదల చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకం పై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. కాగా సంక్రాంతి వరుస సినిమాలు విడుదల కాబోతుండడంతో ఇతర నిర్మాతలు మరియు కొందరు డిస్ట్రిబ్యూటర్లు ఈగల్ మూవీని వాయిదా వేయమని నిర్మాతలని అర్థర్థించారు. కానీ వాళ్లు మాత్రం అందుకు ఒప్పుకోలేదు. ఇలాంటి సమయంలో ఇతర సినిమాలకు కారణంగా ఈగల్ కోసం థియేటర్స్ ని కేటాయించేందుకు డిస్ట్రిబ్యూటర్స్ కఠిన సవాళ్లను ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే 'ఈగల్' రిలీజ్ ని సంక్రాంతి నుంది జనవరి 26 కి వాయిదా వేయాలని డిస్ట్రిబ్యూటర్లు మేకర్స్ కి సూచిస్తున్నారట. జనవరి 26 పబ్లిక్ హాలిడేతో పాటూ లాంగ్ వీకెండ్ కూడా ఉండదంతో సినిమాని వీలైనన్ని ఎక్కువ థియేటర్స్ లో గ్రాండ్ గా రిలీజ్ చేసేందుకు ఛాన్స్ ఉంటుంది. ప్రస్తుతానికి అడియన్స్ లో 'ఈగల్' పై పెద్దగా బజ్ కూడా లేదు. కాబట్టి సంక్రాంతికి లిమిటెడ్ థియేటర్స్ లోనే రిలీజ్ అయ్యే అవకాశం ఉంది. ఇది చాలా రిస్క్ తో కూడుకున్న సిచువేషన్ కాబట్టి ఈగల్ రిలీజ్ ని వాయిదా వేస్తే బాగుంటుందని ఇండస్ట్రీలో ఉన్న పలువురు నిర్మాతలు కూడా పీపుల్ మీడియా వాళ్లకి సూచనలు ఇస్తున్నారట. మరి నిర్మాతలు ఇందుకు ఒప్పుకుంటారా? లేక అదే ప్లాన్ కు కట్టుబడి ఉంటారా? అనేది చూడాలి.

మంచు లక్ష్మి స్టన్ అయ్యే బికినీ షో



మంచు మోహన్ బాబు కూతురు మంచు లక్ష్మి నలిగా, నిర్మాతగా, యాంకర్ గా రాణించి మల్టీ టాలెంటెడ్ గా మంచి పేరు సంపాదించుకుంది. ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ గా ఉంటోంది. ముఖ్యంగా యూట్యూబ్ లో వీడియోలతో తెగ సందడి చేస్తోంది. ఇన్ స్టాలో కొత్త కొత్త ఫొటోలను పోస్ట్ చేస్తోంది. నాలుగు పదుల వయసులో చాలా అందంగా కనిపిస్తోంది మంచు లక్ష్మి. దానికి అమెకు ఫిట్ నెస్ పై ఉన్న ఫోకసే కారణం. ఫిట్ నెస్ విషయంలో అమె ఎక్కడా వెనక్కి తగ్గదు. కఠినమైన వ్యాయామాలు చేస్తూ ఉంటోంది. ప్రతిరోజూ యోగా కూడా సాధన చేస్తూ ఉంటోంది. అందుకే చాలా ఫిట్ గా, ఆరోగ్యంగా, అందంగా కనిపిస్తూ ఉంటోంది. తాజాగా అమె సోషల్ మీడియాలో కొత్త ఫొటోలతో గ్లామర్ ట్రీట్ ఇచ్చింది. న్యూఇయర్ వేడుకల్లో దిగిన ఫొటోలను షేర్ చేసింది. సముద్రంలో షిప్ పై స్విమ్ షూట్ లో సూపర్ స్టైల్స్ ఇచ్చింది. వాటర్ బేబీ అంటూ క్యాప్షన్ ఇచ్చింది. పింక్ కలర్ టాప్, కలర్ ఫుల్ షూట్ లో దర్శనమిచ్చింది. ప్రస్తుతం మంచు లక్ష్మి ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. నెటిజన్లు లైకుల వర్షం కురిపిస్తున్నారు. మంచు అక్క ఫైర్ అంటూ నెటిజన్లు రచ్చ రచ్చ చేస్తున్నారు. ఐదు పదుల వయసుకు చేరువ అయినా కూడా ఇంకా మూడు పదుల వయసు అన్నట్లుగా మంచు డాటర్ అందంగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. హీరోయిన్లు కూడా లక్ష్మి అందం దగ్గర తక్కువేనని మంచు అభిమానులు అంటున్నారు. ఇదే సమయంలో ఎప్పటిలాగే అమెను ట్రోల్స్ చేస్తున్న వారు కూడా ఉన్నారు. 2022లో మోహన్ లాల్ నటించిన మాన్ స్టర్ మూవీతో ప్రేక్షకులను మంచు లక్ష్మి అలరించింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద పర్వాలేదనిపించింది. ప్రస్తుతం అగ్ని పర్వతం అనే లేడీ ఒరియెంటెడ్ చిత్రంలో నటిస్తుంది. ఇక ఈ సినిమా నుంచి రిలీజ్ అయిన పోస్టర్ కు మంచి రెస్పాన్స్ దక్కింది.

చంద్రబాబువి అన్ని డ్రామాలు

చంద్రబాబు అనేక తప్పులు చేశారు
మాల మాదిగల మధ్య చిచ్చుపెట్టారు: చంద్రబాబు
తప్పులు చేయలేదని ఇప్పటికీ ఏ కోర్టు చెప్పలేదు
అనారోగ్య కారణాలు చెప్పి బెయిల్ పై బయటికి వచ్చారు
చంద్రబాబుకు ప్రతి రాజకీయ పార్టీలో కోవర్టులు ఉన్నారు
జగన్మోహన్ రెడ్డి నమ్మకస్తులు నమర్తులకు అసెంబ్లీ టికెట్లు ఇవ్వాలి
రాష్ట్ర మంత్రి నారాయణస్వామి

బద్వేలు: తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడువి అన్ని నాటకాలని రాష్ట్ర మంత్రి నారాయణస్వామి దయ్యబట్టారు సోమవారం బద్వేల్ లో జరిగిన సామాజిక సాధికారికత బస్సు యాత్రలో పాల్గొన్న మంత్రి నారాయణస్వామి విలేకరుల సమావేశంలో మాట్లాడారు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనేక తప్పులు చేశారు అ తప్పులు కప్పిపుచ్చుకోనేందుకు అనేక నాటకాలు వేస్తున్నారు ఇప్పటివరకు చంద్రబాబు ఏ తప్పు చేయలేదని ఏ ఒక్క కోర్టు కూడా చెప్పలేదు అరోగ్య కారణాలు సాకుగా చూపించి బెయిల్ పై బయట తిరుగుతున్నారు చంద్రబాబును నమ్మిన ఏ ఒక్కరు కూడా బాగుపడినట్టు చరిత్రలో లేదు నాకు 45 సంవత్సరాల రాజకీయ చరిత్ర ఉందని గొప్పలు చెప్పుకోవడమే తప్ప ప్రజలకు చేసిందంటూ ఏమీ లేదని ఆయన ఆరోపించారు చంద్రబాబు జైలుకు వెళ్లి వచ్చిన తర్వాత బాబు గ్రాఫ్ బాగా పెరిగిందని తెలుగుదేశం పార్టీకి భారీ స్థాయిలో ఓట్లు వస్తాయని ప్రజలు అనుకోవడం కేవలం అద్భుత కల్పన అని మంత్రి నారాయణస్వామి దయ్యబట్టారు చంద్రబాబుకు ప్రతి రాజకీయ పార్టీలో కోవర్టు లు ఉన్నారని వైసీపీలో కూడా చంద్రబాబు కోవర్టులు ఉన్నట్లు మంత్రి తెలిపారు జగన్మోహన్ రెడ్డి సమర్థులు కాబట్టి తమ పార్టీలో ఉన్న కోవర్టు లను ఎప్పటికి అప్పుడు గుర్తించి వారిని దూరంగా ఉంచుతున్నట్లు తెలిపారు మాల మాదిగల మధ్య చిచ్చు పెట్టింది చంద్రబాబు నాయుడు అని ఆరోపించారు జగన్మోహన్ రెడ్డి పాలన లోనే అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరుగుతున్నట్లు తెలిపారు జరగబోయే ఎన్నికల్లో నమ్మకస్తులు సమర్థులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పార్టీ టికెట్లు ఇవ్వాలని కోరారు జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాలను ప్రేమిస్తాడని తెలిపారు పేద ప్రజల సంక్షేమం కోసం అర్హులైన వారికి నేరుగా వారి వారి ఖాతాల్లో నగదు జమ చేస్తున్నట్లు తెలిపారు మాట తప్పడం మడమ తిప్పడం జగన్మోహన్ రెడ్డికి చేతకాదు అన్నారు మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా నవరత్నాలు కచ్చితంగా అమ్మలు పరుస్తున్నట్లు తెలిపారు మ్యానిఫెస్టోను ముఖ్యమంత్రి భగవద్గీత కురాన్ బైబిల్ లాగా ప్రార్థిస్తారని తెలిపారు తెలుగుదేశం పార్టీ హయాంలో అర్హులు కూడా సర్దైన న్యాయం జరగలేదని ఆరోపించారు చంద్రబాబు నాయుడును నమ్మితే అదో గతి అని ఆరోపించారు సామాజిక న్యాయం ఒక్క జగన్మోహన్ రెడ్డి వల్లనే సాధ్యం అవుతుందని ఆయన తెలిపారు ఇంకా పలు విషయాల గురించి మంత్రి నారాయణస్వామి మాట్లాడారు విలేకరుల సమావేశంలో వైకాపా ఎమ్మెల్సీ గోవిందు రెడ్డి బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా కడప మేయర్ సురేష్ బాబు ఎమ్మెల్సీలు ఇషాక్ భాష రమేష్ యాదవ్ కూడా వైర్మన్ సింగ సాని గురు మోహన్ మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి సగర సంగం చైర్మన్ రమణమ్మ గిద్దలూరు పరిశీలకులు బంగారు సీనయ్య బద్వేలు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ సాయి కృష్ణ గోపవరం మండల మాజీ అధ్యక్షులాలు సరస్వతి పాల్గొన్నారు

ఇంటింటికి అయోధ్య శ్రీరామచంద్ర మూర్తి అక్షింతలు

తుగ్గలి: అయోధ్య నందు శ్రీరామచంద్ర మూర్తి విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరిగే లోపు ప్రతి ఇంటికి అయోధ్యలో చాల రాముని వద్ద పూజించిన అక్షింతలను చేర్చుతామని శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు తెలియజేశారు.మండల పరిధిలోని గల జొన్నగిరి గ్రామంలో రెండవ రోజు అయోధ్య శ్రీరామచంద్రమూర్తి వారి అక్షతలను శివాలయం పూజారి విరుపాక్షేశ్వర స్వామి, భజన మందలి గౌరవాధ్యక్షులు తంబళ్ళ ఉమామహేశ్వర్ల అధ్యర్యంలో అయోధ్యలో రాముని వద్ద పూజించిన అక్షింతలను గ్రామంలోని అర్యవైశ్య వీధి,చెరువు కట్ట కింద వీధి మరియు పోలీస్ స్టేషన్ చుట్టుపక్కల ప్రాంతాలలోని గల ప్రతి ఇంటికి అక్షంతలను పంపిణీ చేసినట్లు శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు తెలియజే శారు.ఈ కార్యక్రమంలో ఉప్పుధ్దపల్లి సొసైటీ సీఈఓ. గిద్దయ్య,శ్రీ విరుపాక్షేశ్వర స్వామి భజన మందల సభ్యులు. శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో అందరికీ కష్టాలే

రైతులపట్ల పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించారు
మాజీ మంత్రి పరిటాల సునీత ఆరోపణ

అనంతపురం, యదార్థవాది ప్రతినిధి : సీఎం జగన్ పాలనలో అన్ని వర్గాలవారు ఇబ్బంది పడినప్పటికీ ఎక్కువగా నష్టపోయింది రైతులేనని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఈ నాలుగేళ్ల 9 నెలల పాటు వైసీపీ ప్రభుత్వం రైతు సమస్యలపై పూర్తిగా నిర్లక్ష్యం వహించిందని విమర్శించారు. కనీసం ఏ ప్రాంతంలో కూడా మంచి పంటలు తీసుకున్న పరిస్థితి కనిపించలేదన్నారు. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో పరిటాల సునీత మీడియాతో మాట్లాడుతూ.. రాజధాని ఏది అంటే రాష్ట్ర ప్రజలు చెప్పుకోలేని పరిస్థితి తీసుకొచ్చారని, రాజధాని అమరావతిని నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో మూడు నెలల్లో టిడిపి అధికారంలోకి వచ్చి, ప్రజా రాజధానిని నిర్మించి తీరుతుందని అమె స్పష్టం చేశారు. వైసీపీ నిర్వహిస్తున్న సర్వేల్లో కూడా వారికి వ్యతిరేకంగా ఫలితాలు వస్తున్నాయని ఇప్పటికే ఎమ్మెల్యేలంతా పార్టీని విడిచి వెళ్లిపోతున్నారని 2024లో వైసీపీ కనుమరుగు అవడం ఖాయమన్నారు. జగన్ పాలనలో అన్ని వర్గాల వారికి అన్యాయం జరిగిందని, ముఖ్యంగా రాయలసీమ ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. కేంద్ర ప్రభుత్వంతో కలిపి ఇచ్చే 15వేల రూపాయలతోనే మొత్తం అంతా ఏదో ఉద్ధరించినట్టు ప్రచారం చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అతివృష్టి, అనావృష్టితో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోనూ రైతులు పంటలు నష్టపోయారని చెప్పారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం వహించడంతో పాటు వ్యవసాయానికి, సాగుకు సంబంధించి సరైన నిధులు కేటాయించకుండా ద్రోహం చేశారన్నారు. ఫలితంగా నాలుగేళ్ల పాటు వర్షాలు కురిసినా.. నీటిని నిల్వ చేసుకోలేని దుస్థితి ఏర్పడిందన్నారు. ప్రాజెక్టుల నిర్వహణకు అయ్యే ఖర్చులు కూడా చెల్లించలేదని సీఎం జగన్ పై పరిటాల సునీత విమర్శలు చేశారు. రాప్తాడు నియోజకవర్గంలోని పేరూరు ప్రాజెక్టుకు వర్షాల వల్ల నీళ్లు వస్తే దానిని పంటలకు ఇవ్వలేకపోయిన చేతగాని సర్కార్ వైసీపీ ప్రభుత్వం అన్నారు. రివర్స్ టెండరింగ్ పేరుతో ప్రాజెక్టులను అభోగతి పాలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం చెప్పుకోదగ్గ విధంగా అనంతపురం జిల్లాకు ఒక్క పరిశ్రమ కూడా రాలేదన్నారు. మరోవైపు నిరుద్యోగుల విషయంలో ఈ ప్రభుత్వం వ్యవహరించిన తీరు అత్యంత దారుణంగా ఉందన్నారు. రాయలసీమ ప్రాంతాల్లో పరిశ్రమలు పెట్టాలంటే భయపడే పరిస్థితి ఏర్పడిందన్నారు. రాప్తాడు విషయానికొస్తే వచ్చిన జాకీ పరిశ్రమను కూడా వెళ్లగొట్టారని పరిటాల సునీత ఆరోపించారు. వైసీపీ ఎమ్మెల్యేల తీరు కారణంగా కియా పరిశ్రమ కూడా ఒకానొక దశలో వెనక్కి వెళ్లిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. మరోవైపు ప్రభుత్వ ఉద్యోగుల్ని, అంగన్వాడీలు, మున్సిపల్ కార్మికులు ఇలా అన్ని వర్గాల వారిని రో÷-డడెక్కే పరిస్థితి తీసుకొచ్చిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. ఉద్యుత్ ఛార్జీలు, పన్నులు పేరుతో ప్రజల రక్తాన్ని జగన్ పీల్చివేశారంటూ మండిడ్డారు. కేవలం నవరత్నాలు అన్న సాకు చూపి ప్రజలను ఎన్ని రకాలుగా దోపిడీ చేయాలో అన్ని రకాలుగా చేశారని ఆరోపించారు. వైసీపీ హయాంలో చేసింది ఏమీ లేకపోయినా ప్రజల భూముల్లో జగన్ బొమ్మలు వేయడం.. టిడిపి హయాంలో నిర్మించిన బిడ్స్ ఇళ్లకు వైసీపీ రంగులు వేయడం మాత్రమే చేశారని ప్రజలు గుర్తించినట్లు చెప్పారు.

సత్వర న్యాయం కోసమే గ్రీవెన్స్ డే: జిల్లా ఎస్పీ అఖిల్

గ్రీవెన్స్ డే లో 12 ఫిర్యాదులు స్వీకరణ

సిరిసిల్ల యదార్థవాది ప్రతినిధి : ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి ప్రతి ఫిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని అందులో భాగంగా నేడు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి అయా పోలీస్ స్టేషన్ అధికారులను బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు ఆస్తి తగాదాల విషయంలో చట్ట ప్రకారం నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు. గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందిస్తున్నామన్నారు. జిల్లాలో ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు. గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటుగా డ్రైస్ ఐపీఎస్ రాహుల్ రెడ్డి పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలకై నిపుణుల కమిటీని వేయాలి

తాత్కాలిక పథకాలతో రాష్ట్ర ఖజానాను దివాలా తియించవద్దు
లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాసు

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి : రాష్ట్రంలో కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమానికి ఆరు గ్యారంటీల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అనిప్రస్తుత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా ఉందో ప్రభుత్వమే విడుదల చేసిన శ్వేత పత్రం ద్వారా తేటతెల్లం కావడంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా రాష్ట్రంలో జరగ వలసిన అభివృద్ధి అర్హులైన వారికి అందవలసిన సంక్షేమ పథకాల హామీలా అమలు మధ్య సమతూకం సాధించాల్సి న గురుతర బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉందని లోక్ సత్తాపార్టీ భావిస్తోందని ఇందుకుగాను ప్రభుత్వం వెంటనే ఆర్థిక సామాజిక రంగ నిపుణుల కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని లోక్ సత్తాపార్టి రాష్ట్ర అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాసు డిమాండ్ చేశారు. 2014-15 లో బడ్జెట్ రుణ భారం సుమారు 72 వేల కోట్లు కాగా ప్రస్తుతం రాష్ట్ర వార్షిక రెవెన్యూలో 34 శాతం డబ్బులు అప్పులు చెల్లించటానికే సరిపోతుందని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొన్న అప్పుల్లో ప్రభుత్వం విధిగా చెల్లించాల్సిన అవసరం లేనివి పక్కన బెట్టి బడ్జెట్ అప్పులు బడ్జెట్ బయట రుణాలు కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన సుమారు 40వేల కోట్లను లెక్కిస్తే ప్రస్తుతం రాష్ట్ర రుణ భారం 5,50,000 కోట్లుగా తేలింది అని ఆయన అన్నారు. రాష్ట్ర స్థూల ఆదాయంలో అప్పుల నిష్పత్తి 39 శాతానికి చేరడం రోజు వారీ ఖర్చులకు సైతం రిజర్వు బ్యాంక్ నుంచి ప్రభుత్వం ఓవర్ డ్రాఫ్ట్ రుణం తీసుకుని అధిక వడ్డీ చెల్లించాల్సి రావడం దురదృష్ట కర పరిణామమని తుమ్మనపల్లి అన్నారు. అప్పులు చేసి తాత్కాలిక పథకాలు రాష్ట్ర ఖజానాను దివాలా తీయించే పనులను ప్రభుత్వం చేపట్టవద్దని ఆయన కోరారు. ఇంకా ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నందిపేట రవీందర్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస వర్మ, కార్యదర్శి మల్లాది కిషోర్ వంశీ ప్రసాద్ మాచవరం శ్రీధర్ రావు యం. ఫనిధర్ తదితరులు పాల్గొన్నారు.

అప్పుల పేరుతో కాంగ్రెస్ కాలయాపన

ఆరు గ్యారెంటీలు ఎలా అమలు చేస్తారో చెప్పాలి
ప్రజలను మోసం చేస్తే ఊరుకునేది లేదు
బిజెపి కార్యదర్శి బండి సంజయ్ వెల్లడి

హైదరాబాద్ యదార్థవాది : అప్పుల పేరుతో కాంగ్రెస్ కాలం వెళ్లదీస్తోందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అన్నారు. సోమవారం నాడు బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ...ఆరు గ్యారెంటీలు ఎలా అమలు చేస్తారో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాలని అన్నారు. వందరోజుల్లో ఎలా అమలు చేస్తారో ప్రజలకు చెప్పాలి. కొత్త ప్రభుత్వమని కాంగ్రెస్ నేతలు ప్రజలను మోసం చేయొద్దు. ప్లాన్ వివరించి ప్రజలకు భరోసా ఇవ్వాలి. అప్పు తీర్చేందుకు ప్లాన్ చెబితే పెట్టుబడులు వస్తాయి. డ్రగ్స్ కేసు తిరగదోడాలి.. ఎంత పెద్దవాళ్లు ఉన్నా బయటకు లాగాలి. కేసీఆర్ డ్రగ్స్ కేసు విషయం మాట్లాడినప్పుడు రాష్ట్రం అంతా ఊడికిపోయింది. ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్యలపై విచారణ జరిపించాలి. ఈ కేసులు మూసివేసింది ఎవరో బయటపెట్టాలి. టీఎస్ఎస్పీ పేపర్ లీకేజ్ కేసు నీరు గార్చింది ఎవరు..? 317జీవో నవరిస్తారా లేదా చెప్పాలని బండి సంజయ్ పేర్కొన్నారు. గ్యాంగ్‌స్టర్ నయీముద్దీన్ ఎన్‌కౌంటర్ తర్వాత భారీగా డబ్బు బయటపడిందని అన్నారు. నయీం అక్రమంగా సంపాదించిన ఆస్తులు ఎటు పోయాయి. ఈ కేసును తవ్వితే చాలా పార్టీల్లోని నేతల బండారం బయట పడుతుందన్నారు. నయీం కేసు అస్సలు బయటకు వస్తే రెండు మూడు జిల్లాలు బాగుపడతాయి. కాంగ్రెస్ కాళేశ్వరంపై సీబీఐ విచారణ చేయించాలని కోరారు. సీబీఐకి ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న అభ్యంతరం ఏంటని అన్నారు. సీబీఐ విచారణ చేయించమని కిషన్‌రెడ్డి మాట్లాడితే గుంటనక్కల తరహాలో దాడి చేశారు. తెలంగాణ అభివృద్ధి జరగాలంటే.. సంక్షేమ పథకాలు అమలు జరగాలంటే తెలంగాణ నుంచి అత్యధిక బీజేపీ ఎంపీలను గెలిపించాలి. మోదీని అడిగి మేము అధిక నిధులు తెప్పించుకునే అవకాశం ఉంటుంది. ఇవి ఫిల్లీ ఎన్నికలు... ఈ ఎన్నికల్లో మోదీ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలి. మాజీమంత్రి ఈటల రాజేందర్ పార్టీని నమ్మి బీజేపీలో కొనసాగుతున్నారు. ఎంతోమంది వెళ్లిపోయారు... కానీ ఈటల ఇక్కడే ఉన్నారని బండి సంజయ్ తెలిపారు. బీఆర్ఎస్ బీజేపీ ఒక్కటే ఎలా అవుతుందో చెప్పాలి. బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు కలిసి ఆడుతున్న నాటకం ఇది. కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు పది సీట్లు తగ్గితే వారు సహకరించు కునే వారు. పార్టీలోకి స్వలాభం కోసం వచ్చే వారిని స్వాగతించం. పార్టీ కోసం పనిచేసేందుకు సిద్ధంగా ఉండే వారికి సహకరిస్తాం. బీఆర్ఎస్‌కు ఓటేయడం వల్ల ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు. కేటీఆర్ అహంకారంతోనే బీఆర్ఎస్ ఓడిపోయింది. పార్టీ పేరులో తెలంగాణ పేరు తొలగించిన మూర్ఖులు వీరు. బీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీ నా ... జాతీయ పార్టీనా స్పష్టం చేయలేదు. తెలంగాణ రాష్ట్రం కోసం కేసీఆర్ ఏనాడూ పార్లమెంట్‌లో మాట్లాడలేదు. బీఆర్ఎస్‌కు ఓటేస్తే మూసీలో ఓటేసినట్టే బీఆర్ఎస్ పార్టీ నుంచి చాలా మంది టచ్‌లో ఉన్నారు. ఈ ఎన్నికలు మోదీ ఎన్నికలనీ ఎవరిని అడిగినా చెబుతారని బండి సంజయ్ పేర్కొన్నారు.

మెదక్ లో సంక్రాంతి ముగ్గుల పోటీలు
విజేతలకు రూ 10 వేల బహుమతి
మైనం పల్లి శివాణి

మెదక్ యదార్థవాది ప్రతినిధి సంక్రాంతి పర్వదిన పురస్కరించుకొని మెదక్ ఎమ్మెల్యే నతీమణి మైనం పల్లి శివాణి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ నెల 11 న మెదక్ పట్టణం లోని సిద్ధార్థ స్కూల్ లో ముగ్గుల పోటీలు మహిళకు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సాగుతాయి. పోటీలో గెలుపొందిన మొదటి విజేతకు రూ 10 వేలు, ద్వితీయ బహుమతి రూ 7500, ఉత్తమ ముగ్గులు వేసిన మూలో ముగ్గురికి 5 వేల చొప్పున అందించనున్నట్టు వెల్లడించారు.. వీటితో పాటు పోటీలో పాల్గొన్న మహిళలకు ప్రోత్సాహక బహుమతులు కూడా అందిస్తున్నట్టు తెలిపారు. పోటీలో పాల్గొనే మహిళలు ఎవరి రంగులు, వస్తువులు వారే తెచ్చుకోవాలి నిర్వాహకులు సూచించిన నిబంధనలు పాటించాలి తెలిపారు. ఇతర వివరాలకు 9908047659 భవాని, 9491674731 అనిత లను సంప్రదించాలని అమె తెలిపారు.

కాంగ్రెస్ పాలనలో అబద్ధాల ప్రచారం
బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి : కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం నాడు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ నేతలు పోలీస్ వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను బెదిరిస్తున్నారు. మా కుటుంబ సభ్యులపై కాంగ్రెస్ నేత తీన్మార్ మల్లన్న అసత్య ప్రచారం చేస్తున్నారు. విద్యుత్ శాఖలో నా భార్యకు అక్రమంగా ఉద్యోగం ఇచ్చినట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. నా భార్య నీలిమా ఏపీఎస్ఆటీ బోర్డ్ పరీక్షల్లో టాప్ మార్కులతో 1992లో ఏతః ఉద్యోగం సంపాదించింది.. అప్పట్లో ఏ ప్రభుత్వం ఉంది.. 35ఏళ్ల క్రితమే నా భార్య ఉద్యోగం సంపాదించింది. ఆ తర్వాత 2020 నవంబర్ 19వ తేదీన బీఆర్ఎస్ తీసుకుంది. ప్రస్తుతం అనురాగ్ విద్యాసంస్థలకు సీతఃఓగా పని చేస్తున్నారు. తీన్మార్ మల్లన్నపై పరువు నష్టం దావా వేస్తా. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం మళ్లీ మా మీద కుటుంబ సభ్యులను తులనాడుతున్నారు. మల్లన్నపై ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంది. నా భార్య ఉద్యోగం పై ఏ విచారణ అయినా చేసుకోండి. మా యూనివర్సిటీకి ఇంటిలిజెన్స్ అధికారులు వచ్చి బెదిరిస్తున్నారు. ప్రజలు తరిమికొట్టక ముందే చీద పురుగు మీద చర్యలు తీసుకోండి. లేదంటే మాకు క్షమాపణ చెప్పాలి' అని పల్లా రాజేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు.

సిద్దిపేట పోలీస్ కమిషనర్ గా
బాధ్యతలు స్వీకరించిన బి. అనురాధ

సిద్దిపేట యదార్థవాది ప్రతినిధి : సిద్దిపేట్ నూతన పోలీస్ కమిషనర్ గా సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ బి. అనురాధ ముందుగా పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీలు అందె శ్రీనివాసరావు ఎస్ మల్లారెడ్డి ఏ ఆర్ అడిషనల్ డీసీపీలు రామ్ చంద్రరావు సుభాష్ చంద్రబోస్ సిద్దిపేట ఏసీపీ సురేందర్ రెడ్డి గజ్వేల్ ఏసిపి రమేష్ హుస్నాబాద్ ఏసిపి సతీష్ ఎస్సి ఏసిపి రవీందర్ రాజు ట్రాఫిక్ ఏసిపి ప్రసన్నకుమార్ సిఐలు ఎస్ఐలు ఏఓ యాదమ్మ కమిషనర్ కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కమిషనర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి జిల్లాలోనిభౌగోళిక పరిస్థితులు నేరాలను అరికట్టేందుకు చేస్తున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జిల్లాకు రావడం ఆనందంగా ఉందని నేర నియంత్రణకు అధిక ప్రాధాన్యత ఇస్తానిఅసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణకై అధిక ప్రాధాన్యత ఇస్తూ జిల్లా ఫ్రెండ్లీ పోలీస్ గా మెదులుతామని అమె అన్నారు.

ఆరు నెలల శిక్షణ నిమిత్తం
జిల్లాకు ట్రైనీ ఐపీఎస్

సిరిసిల్ల యదార్థవాది ప్రతినిధి : శిక్షణలో భాగంగా 2022 బ్యాచ్ రాహుల్ రెడ్డిని సిరిసిల్ల జిల్లాకు ప్రొబేషనల్ శిక్షణ నిమిత్తం ఆరు నెలల రాజన్న సిరిసిల్ల జిల్లాకు కేటాయించగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ కు రిపోర్ట్ చేశారు. 2022 బ్యాచ్ తెలంగాణకు చెందిన రాహుల్ రెడ్డి బి.టెక్ పూర్తి చేసి సివిల్ సర్వీసెస్ ద్వారా తెలంగాణ క్యాడర్ ఐపిఎస్ కు ఎంపికయ్యారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆరు నెలల పాటు వివిధ విభాగాల్లో ప్రాక్టికల్ శిక్షణ పొందనున్నారు.

తిరుమలలో 16న పార్వేట ఉత్సవం

ఆర్జిత సేవలు రద్దు చేసినట్లు టిడిపి వెల్లడి

తిరుమల, : తిరుమల శ్రీవారి ఆలయంలో ఈ నెల 16న పార్వేట ఉత్సవం నిర్వహిస్తున్నట్లు టీటీడీ తెలిపింది. ఈ క్రమంలో టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. ఆ రోజు అర్జిత సేవల్ని రద్దు చేస్తున్నట్లు టీటీడీ తెలిపింది. భక్తులు ఈ విషయాన్ని గమనించాలని టీటీడీ సూచించింది. సంక్రాంతి పండుగ సమయంలో తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి పార్వేట ఉత్సవాల కారణంగా తిరుమల తిరుపతి దేవస్థానం పలు సేవలను రద్దు చేసింది. సంక్రాంతి సందర్భంగా 14న శ్రీ గోవిందరాజులస్వామివారి ఆలయంలో భోగితేరు, 15న మకర సంక్రాంతి పండుగ నిర్వహిస్తారు. 14న సాయంత్రం 5.30 గంటల నుంచి రాత్రి ఏడు గంటల వరకు శ్రీ ఆండాళ్ అమ్మవారు, శ్రీకృష్ణస్వామివారిని భోగితేరుపై కొలువుదీర్చి ఊరేగిస్తారు. 16న పార్వేట ఉత్సవం నిర్వహిస్తారు. అదే రోజు గోదా పరిణయోత్సవం కూడా ఉంటుంది. ఉదయం 9 గంటలకు ఆండాళ్ అమ్మవారి మాలలను శ్రీశ్రీశ్రీ పెదజీయర్ మఠం నుంచి ఆలయ నాలుగు మాడ వీధులలో ఊరేగింపుగా తీసుకెళ్లి స్వామి వారికి సమర్పిస్తారు. అదే రోజు మధ్యాహ్నం ఒంటిగంటకు శ్రీ మలయప్పస్వామివారు, శ్రీకృష్ణస్వామివారు పార్వేట మండపానికి వేంచేస్తారు. అస్థానం, పార్వేట కార్యక్రమాల అనంతరం స్వామివారు ఆలయానికి చేరుకుంటారు. ఈ నేపథ్యంలో 16న శ్రీవారి ఆలయంలో నిర్వహించాల్సిన అష్టదళ పాదపద్మారాధన, కల్యాణోత్సవం, ఊంజలసేవ, ప్రహ్మోత్సవం, సహస్రదీపాలంకరణ సేవలను టీటీడీ రద్దు చేసింది. జనవరి 7న ప్రారంభమైన శ్రీ ఆండాళ్ నీరాలోత్సవాలు ఈ నెల 13 వరకు కొనసాగనున్నాయి.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022, RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.1-3-183/40/46/29, GHANDHI NAGHAR, HYDERABAD-500080 TELANGANA STATE. CELL:8500765666, 9491330519.